జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | బుధవారం 8 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 148 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528


శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం సూర్యోదయం: 5:31 । సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 11:42 । చంద్రాస్తమయం: 11:30 తిథి: బహుళ సప్తమి ఉ. 8:43 వరకు, తదుపరి అష్టమి, నక్షత్రం: ఉత్తరాభాద్ర మ. 12:44 వరకు, తదుపరి రేవతి, యోగం: శోభ ఉ. 11:49 వరకు, తదుపరి అతిగండ, కరణం: బవ ఉ. 8:43 వరకు, తదుపరి బాలవ రా. 8:05 వరకు, తదుపరి కౌలవ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# బ్యాగు బరువు




బరువు పట్టించుకోవడంలే.. ప్రీ ప్రైమరీకి పుస్తకాలు అంటగడుతున్న విద్యాలయాలు



ఆటపాటలతో సరదాగా పాఠాలు నేర్చుకోవాల్సిన మూడేళ్ల చిన్నారులు పుస్తకాలతో సావాసం చేస్తున్నారు. బ్యాగులు భుజాన వేసుకుంటూ భారంగా పాఠశాలలకు వెళు_న్నారు. వీరి బాల్యం తొలి నుంచే బుక్కుల్లో బందీ అవుతోంది. అమ్మ ఒడి నుంచి బడి బాట పట్టిన మూడేళ్ల చిన్నారులకు బ్యాగుల మోత తప్పడం లేదు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం పూర్వ ప్రాథమిక విద్యాలయాల్లో చిన్నారులకు అసలు బ్యాగే ఉండకూడదు. వారికి 'ప్లే వే' పద్ధతిలో బోధన సాగాలి. కానీ జిల్లాలోని ప్రైవేటు ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చిన్నారులు బ్యాగులతోనే తరగతులకు వెళ్తున్నారు. అక్షరం రాని ఆ పిల్లలకు రంగురంగుల పుస్తకాలను పాఠశాల యాజమాన్యాలు అంటగడుతున్నాయి.

## ఇక పక్కాగా... సన్నవడ్ల లెక్క

### రాష్ట్రంలో ఎక్కడ విత్తనాలు కొనుగోలు చేసినా.. జిల్లాల వ్యవసాయశాఖ కార్యాలయానికి వివరాలు



**కామారెడ్డి**

రైతులు పండించే సన్నరకం వరి ధాన్యానికి సరైన ధర, సకాలంలో బోనస్ అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. విత్తనం కొన్నప్పుడే సాగు లెక్కలు తేల్చేలా చర్యలు చేపట్టింది. సాధారణంగా పంట చేతికి వచ్చిన తర్వాత అది ఏ రకమో తేల్చడం అధికారులకు కష్టంగా మారుతోంది. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వం క్షేత్రస్థాయిలో మార్పులు చేసింది. రైతులు దుకాణాల్లో విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే ఆ వివరాలను దుకాణదారుడు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లించేందుకు గుర్తించిన ఏడు రకాల సన్నరకం విత్తనాలను ఆన్‌లైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాకు చెందిన రైతులు రాష్ట్రంలో ఎక్కడ విత్తనాలు కొనుగోలు చేసినా.. ఆ వివరాలను జిల్లాల వ్యవసాయశాఖ - మిగతా 2లో

## అడుగడుగు.. గుంతల మడుగు

### రూరల్ నియోజకవర్గంలోఅధ్వానంగా పలు రహదారులు



**ఇందల్‌వాయి**

నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గంలోని పలు రహదారుల పరిస్థితి అధ్వానంగా మారింది. అడుగడుగునా గుంతలతో ప్రయాణం ప్రమాదకరంగా మారి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ చిత్రంలో కనిపిస్తోంది ఇందల్‌వాయి–ధర్పల్లి ప్రధాన రహదారి. అన్నాపల్లి సమీపంలో ఇలా అధ్వానంగా ఉంది. తిర్మన్‌పల్లి నుంచి అన్నాన్‌పల్లి చెరువు వరకు రహదారిని పునర్నిర్మించి దాదాపు మూడేళ్లవుతోంది. కానీ అటవీశాఖ నుంచి అనుమతి లేవని అన్నాన్‌పల్లి, వెంగల్‌పాడ్ సమీపంలో అసంపూర్తిగా వదిలేశారు. ఇక్కడ ఒకే వైపు నుంచి వాహనాలు వెళ్లాలనే తొందరలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఏళ్లు గడుస్తున్నా.. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. దీంతో పాటు వెంగల్‌పాడ్ వాగు వద్ద గతేడాది కోతకు గురైన రహదారిని మొరంతో పూడ్చి వదిలేశారు. ప్రస్తుతం అక్కడ గుంతగా మారడంతో వాహనదారులు - మిగతా 2లో

## యాజమాన్య బదిలీలో మాయాజాలం

### తహసీల్దార్, ఆర్డీవో అనుమతి లేకున్నా ఐదెకరాలకు మ్యుటేషన్?



**నిజామాబాద్**

రెవెన్యూ శాఖలో అక్రమాల పరంపర కొనసాగుతోంది. జిల్లాలో ఒక మ్యుటేషన్ (యాజమాన్య హక్కు బదిలీ)ను నిబంధనలు పాటించకుండా చేయగా.. అది అక్రమం అని ఇక్కడి అధికారులకు బదులు హైదరాబాద్‌లోని సీసీఎల్ఏ వారు తేల్చారు. ఈ ఘటనపై ప్రత్యేక అధికారిని విచారణకు నియమించారు. ఈ వ్యవహారంలో ఎవరెవరు ఉన్నారో కూపీ లాగుతున్నారు. నందిపేట మండలానికి చెందిన తహసీల్దార్, ఆర్డీవో తమ వేలిముద్ర (థంబ్) వేయకున్నా.. ఎలాంటి పరిశీలన చేయకున్నా.. ఐదు ఎకరాల భూమికి సంబంధించిన పెండింగ్‌లోని మ్యుటేషన్ నెల కిందట అప్రూవల్ అయిపోయింది. ఈ విషయాన్ని సీసీఎల్ఏ అధికారులు 'భూభారతి' పోర్టల్‌లో పసిగట్టారు. జిల్లా కలెక్టర్‌కు వారం కిందట సమాచారం ఇచ్చారు. ఆమె వెంటనే ఆర్మూర్ సబ్ కలెక్టర్‌ను విచారణ అధికారిగా నియమించారు. - మిగతా 2లో

# కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆర్థిక ఉగ్రవాదులు

ఈఈ లేఖ పట్టించుకోకుండా ప్రాజెక్టు సంస్థ మరమ్మతులు చేపట్టలేదన్నారు. గోదావరి వరదకు 2022లో కన్నెపల్లి పంపుహౌస్‌లు మునిగాయని గుర్తుచేశారు.

**మేడిగడ్డ బ్యారేజీ వెన్నుపూస లాంటిది**

ఈ విషయం పట్టించుకోకపోవడం వల్ల 2023లో కాళేశ్వరం పిల్లర్లు కూలాయని సీఎం వెల్లడించారు. బ్యారేజీల నిర్మాణానికి ముందు భూమిలో పరీక్షలు చేయలేదన్నారు. ఒక బ్యారేజీ నుంచి ఎత్తిపోస్తే మూడు బ్యారేజీలవి వరుసగా ఎత్తాలన్నారు. ఇసుక మేటలపై నిర్మించడం వల్ల నిల్వ చేసిన నీటి ఒత్తిడికి బ్యారేజీ కుంగిందని వెల్లడించారు. నాలుగు పిల్లర్లు కుంగిపోతే ఏమవుతుందని కేసీఆర్ అంటున్నారని తెలిపారు. గోదావరి జలాల ఎత్తిపోతలకు మేడిగడ్డ బ్యారేజీ వెన్నుపూస లాంటిదని ప్రస్తావించారు. వెన్నుపూస దెబ్బతింటే చేసేదేమీ ఉండదని సీఎం అన్నారు. నీళ్లు అలా వస్తే ఇలా పోతాయన్నారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి మూడేళ్లలో కట్టిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు.

**కేసు పెట్టిందే కేసీఆర్ ప్రభుత్వమే**

వారం రోజులు ఇస్తే తడాఖా చూపిస్తానని సవాళ్లు విసురుతున్నారని కేసీఆర్ మిడిమిడి జ్ఞానం ఉన్నవారిని పంపితే ఇష్టానుసారం మాట్లాడుతున్నారని సీఎం ప్రస్తావించారు. ప్రాజెక్టు కూలిందని మహదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు పెట్టిందే కేసీఆర్ ప్రభుత్వమని గుర్తుచేశారు. నాణ్యత లోపం వల్ల కాళేశ్వరం కూలిందని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ జరిగిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్, కేటీఆర్ సహా అధికారులందరినీ కమిషన్ విచారించిందని పేర్కొన్నారు.

నిపుణుల సూచనల మేరకు బ్యారేజీ గేట్లు పైకి ఎత్తి ఉంచామని వెల్లడించారు. గోదావరి నీళ్లు ఆపితే ప్రాజెక్టు నిండి బరువు పడి మరింత కుంగుతుందన్నారు. భూమి కుంగితే



బ్యారేజీ పోతుందని, భద్రాచలం వరకు కొట్టుకుపోతుందిని సీఎం వెల్లడించారు. నిపుణులు ఇచ్చిన సమస్య పరిష్కారం అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

**కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబం**

కరవు వస్తే కాళేశ్వరం ప్రజలకు పనికొస్తుందని చెబుతున్నారు. తాటిచెట్టులా పెరిగితే సరిపోదు తలకాయలో గుజ్జు ఉండాలని సీఎం విమర్శించారు. ఎల్‌నినో వల్ల కరవు వస్తే వర్షాలు, వరదలు, తుపానులు లేవన్నారు. ఎల్‌నినో వల్ల వర్షాలు రాకపోతే వరదలు ఎలా వస్తాయి? ఎలా ఒడిసి పట్టాలి? అని సీఎం విమర్శించారు. కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబమని వ్యాఖ్యానించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆర్థిక ఉగ్రవాదులని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ఆర్థిక మూలాలను దోపిడీ, విధ్వంసం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ముసుగులో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ దోపిడీకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శల వర్షం కురిపించారు. తెలంగాణ ఉద్యమంలో ముందున్న కోదండరామ్, ప్రొ.యాదగిరి వంటి వారిని దగ్గరకు రానివ్వలేదన్నారు.

**లేఖ రాస్తే శాసనసభలో చర్చిద్దాం**

కాళేశ్వరం అంశంపై కేసీఆర్ లేఖ రాస్తే శాసనసభలో చర్చిద్దామని సీఎం సవాల్ విసిరారు. కాళేశ్వరంపై వారం కాదు మూడేళ్లు కేసీఆర్‌కే అప్పగిస్తామని వెల్లడించారు. ఎల్ అండ్ టీ, కాంట్రాక్టర్లను తీసేసి మేజర్ కాంట్రాక్టర్‌గా కేసీఆర్‌కే అప్పగిస్తామన్నారు. హెడ్ కాంట్రాక్టర్‌గా ఎలా పునరుద్ధరిస్తారో కేసీఆర్ చేయాలన్నారు. కేసీఆర్ వాదనలో బలం ఉంటే ఏ తప్పు చేయకపోతే సభకు రావాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు స్పీకర్‌ను రిక్వెస్ట్ చేసి సభ పెడతానన్నారు. వారు కోరుకున్నన్ని రోజులు శాసనసభ సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

**సంయుక్త సమావేశాలు నిర్వహిస్తాం**

కేసీఆర్‌ను ప్రత్యేకంగా మండలికి కూడా అనుమతిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఒకేసారి సంయుక్త సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూలంకషంగా చర్చిద్దామన్నారు. నిపుణులు, అడ్వకేట్ జనరల్‌ను సభకు పిలిచి జాయింట్ సెషన్ నిర్వహిద్దామని పేర్కొన్నారు. కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదన్నారు. తెలంగాణ ప్రజలు కట్టిన పన్నులు గోదావరి పాలు కాకూడదని సీఎం అన్నారు.

**నేరగాళ్లను శిక్షించలేకపోతున్నాం**

మూడు బ్యారేజీలు ఉపయోగపడి ఉంటే రాత్రింబవళ్లు ఉండి పూర్తి చేసేవాళ్లమని సీఎం అన్నారు. నిజంగా ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో అసహనంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. నేరగాళ్లను శిక్షించలేకపోతున్నామని ప్రస్తావించారు. ప్రాజెక్టును వినియోగంలోకి తేలేకపోతున్నామనే బాధ ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలు ఉరి తీయాలని కోరుకుంటుంటే నిబంధనలు అడ్డు వస్తున్నాయన్నారు. తప్పిదాలను సరిదిద్దుకునేందుకే నిపుణుల కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. సరిదిద్దడం మరో పెద్ద తప్పుగా మారితే అత్యంత ప్రమాదకరం అవుతుందని వెల్లడించారు.

# రెవెన్యూ శాఖ ఏం పనిచేస్తోంది?

**హైదరాబాద్:** ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులను పరిశీలించి నిర్ణయం తీసుకోకుండా రెవెన్యూ శాఖ ఏం చేస్తోందని హైకోర్టు ప్రశ్నించింది. అధికారుల అలసత్వం కారణంగా పెరిగిపోతున్న పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. భూ సంబంధిత దరఖాస్తులను సకాలంలో పరిష్కరించకపోవడంతో ప్రజలు పెద్దఎత్తున హైకోర్టును ఆశ్రయించాల్సి వస్తోందని అభిప్రాయపడింది. అధికారులు తమ విధులను నిర్ణీత గడువులో నిర్వర్తిస్తే ఇటువంటి వ్యాజ్యాలు కోర్టుకు రావాల్సిన అవసరం ఉండదని పేర్కొంది. రెవెన్యూ సేవలకు సంబంధించిన పౌరుల ఫిర్యాదుల పరిష్కారానికి అనుసరిస్తున్న ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌వోపీ) ఏంటని ప్రశ్నించింది. రోజూ న్యాయస్థానం ముందుకొస్తున్న పిటిషన్లలో దాదాపు ఒకే రకమైన ఫిర్యాదులు ఉంటున్నాయని వ్యాఖ్యానించింది. దరఖాస్తులు చేసినా ఫీల్డ్ సర్వేలు నిర్వహించకపోవడం, రెవెన్యూ రికార్డుల్లో పేర్ల మారి?పడిలో జాప్యం, రెవెన్యూ ఎంట్రీలను సరిదిద్దకపోవడం, పట్టాదారు పాస్ బుక్‌ల నుంచి సర్వే నంబర్లను తొలగించడం, రిజిస్టర్డ్ సేల్ డీడ్‌లు లేదా ఇతర కన్వేయన్స్‌ల తర్వాత పట్టాదారు పాస్ బుక్‌ల జారీలో జాప్యం లాంటి సమస్యలు ఉంటున్నాయని పేర్కొంది. ఎస్‌వోపీపై నాలుగు వారాల్లోగా సమగ్ర అఫిడవిట్‌ను దాఖలు చేయాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశిస్తూ తదుపరి విచారణను వచ్చే నెల 4కు వాయిదా వేసింది.

**మీ పని చేయడానికీ కోర్టు ఆదేశాలు...**

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం ఊట్పల్లిలోని ఎకరం భూమిని రెవెన్యూ రికార్డుల్లో తన పేరిట నమోదు చేయకపోవడాన్ని సవాల్ చేస్తూ హన్మాండ్లు హైకోర్టులో



పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. దరఖాస్తు పెండింగ్‌లోనే ఉందని, సంబంధిత అధికారులను నిర్ణయం తీసుకోవాలని ఆదేశించాలని కోరారు. రెవెన్యూ ఏజీపీ వాదిస్తూ.. దరఖాస్తులపై నిర్ణయాలు తీసుకుంటున్నా పోస్టల్ వ్యవస్థ ద్వారా సమాచారాన్ని పంపడంలో ఆలస్యం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రెవెన్యూ శాఖ పని తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అధికారుల అలసత్వం కారణంగా ప్రజలు కోర్టును ఆశ్రయించాల్సి వస్తుండటంతో, పరిపాలనావ్యవస్థ చేయాల్సిన పనులపై హైకోర్టు ఆదేశాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యాజ్యాలతో కోర్టుపై అనవసర భారం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకునే అవకాశం ఉంటే అనవసరంగా కోర్టులను ఆశ్రయించే పరిస్థితి తగ్గుతుందన్నారు.

# రకింగ్ కొత్త వ్యాయమం

**హైదరాబాద్ :** ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ వాకింగ్ చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఇటీవల ఫిట్‌నెస్ ప్రపంచంలో 'రకింగ్ ' అనే కొత్త వ్యాయామ విధానం ట్రెండ్ అవుతోంది. సైనికులు ఎన్నో ఏళ్లుగా అనుసరిస్తున్న ఈ పద్ధతి ఇప్పుడు సాధారణ ప్రజల్లోనూ ప్రాచుర్యం పొందుతోంది. ఈ పద్ధతి పాటించడం వల్ల సాధారణ వాకింగ్ కంటే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. అసలేంటీ రకింగ్? దీనిని ఎలా చేయాలి?రకింగ్ అనేది వీపుపై బరువున్న బ్యాక్‌ప్యాక్ ధరించి నడిచే వ్యాయామం. ఇందులో శరీర సామర్థ్యానికి తగ్గట్టుగా బ్యాగ్‌లో బరువు పెట్టుకుని నిర్ణీత దూరం లేదా సమయం పాటు నడుస్తారు. ఇది కార్డియో వ్యాయామంతో పాటు కండరాలపై కూడా ప్రభావం చూపే ఫుల్ బాడీ వర్కౌట్‌గా పరిగణిస్తారు. సాధారణ వాకింగ్‌లో శరీర బరువును మాత్రమే మోస్తూ నడుస్తాం. కానీ రకింగ్‌లో అదనపు బరువును మోయాల్సి ఉండటంతో కాళ్లు, నడుము, వీపు, భుజాలు, పొత్తికడుపు కండరాలు మరింతగా పనిచేస్తాయి. దీనివల్ల శరీరం ఎక్కువ శక్తిని వినియోగించి ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేస్తుంది. అందుకే తక్కువ సమయంలోనే మంచి ఫిట్‌నెస్ ఫలితాలు కనిపించే అవకాశం ఉంటుంది.రకింగ్ వల్ల గుండె వేగం క్రమంగా పెరిగి రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీని వల్ల గుండె కండరాలు బలపడటంతో పాటు హృదయ సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. ఊపిరితిత్తుల పనితీరు కూడా మెరుగుపడి శరీరంలో ఆక్సిజన్ సరఫరా సమర్థవంతంగా జరుగుతుంది.బరువు తగ్గాలనుకునే వారికి రకింగ్ మంచి ఎంపికగా నిపుణులు సూచిస్తున్నారు. అదనపు



బరువును మోస్తూ నడవడం వల్ల సాధారణ వాకింగ్‌తో పోలిస్తే ఎక్కువ క్యాలరీలు ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుదల వేగవంతమై బరువు తగ్గే ప్రక్రియకు సహాయపడుతుంది. అదే సమయంలో కండరాల బలం కూడా పెరగడం దీని మరో ప్రత్యేకత.మొదటిసారి రకింగ్ చేసే వారు భారీ బరువుతో ప్రారంభించకూడదు. వైద్యులు, ఫిట్‌నెస్ నిపుణుల సూచన ప్రకారం శరీర బరువులో 5 నుంచి 10 శాతం వరకు మాత్రమే బరువు ఉన్న బ్యాగ్‌తో ప్రారంభించడం మంచిది. ఉదాహరణకు 60 కిలోల బరువు ఉన్న వ్యక్తి 3 నుంచి 6 కిలోల బరువుతో మొదలు పెట్టవచ్చు. క్రమంగా శరీరం అలవాటు పడిన తర్వాత బరువును కొద్దికొద్దిగా పెంచుకోవచ్చు.రకింగ్ చేసే సమయంలో నాణ్యమైన బ్యాక్‌ప్యాక్‌ను ఉపయోగించాలి. బరువు రెండు భుజాలపై సమానంగా పడేలా బ్యాగ్‌ను సర్దుకోవాలి. నడుస్తున్నప్పుడు శరీరాన్ని నిటారుగా ఉంచి, సరైన భంగిమలో నడవడం అవసరం. మోకాళ్లు, నడుము లేదా వెన్నెముక సమస్యలు ఉన్నవారు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు వైద్యుల సలహా తీసుకున్న తర్వాతే రకింగ్ ప్రారంభించాలి.ఫిట్‌నెస్‌ను మెరుగుపరచుకోవాలనుకునే వారు, బరువు తగ్గాలనుకునే వారు, సాధారణ వాకింగ్‌ను మరింత సవాలుగా మార్చుకోవాలనుకునే వారికి రకింగ్ మంచి ఎంపిక. అయితే ప్రారంభంలో తక్కువ బరువుతో, తక్కువ దూరం నడిచి క్రమంగా వ్యాయామ తీవ్రతను పెంచుకుంటేనే పూర్తి ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## బ్యాగు బరువు

కామారెడ్డి

ఆటపాటలతో సరదాగా పాఠాలు నేర్చుకోవాల్సిన మూడేళ్ల చిన్నారులు పుస్తకాలతో సావాసం చేస్తున్నారు. బ్యాగులు భుజాన వేసుకుంటూ భారంగా పాఠశాలలకు వెళ్తున్నారు. వీరి బాల్యం తొలి నుంచే బుక్కుల్లో బందీ అవుతోంది. అమ్మ ఒడి నుంచి బడి బాట పట్టిన మూడేళ్ల చిన్నారులకు బ్యాగుల మోత తప్పడం లేదు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం పూర్వ ప్రాథమిక విద్యాలయాల్లో చిన్నారులకు అసలు బ్యాగే ఉండకూడదు. వారికి 'ప్లే వే' పద్ధతిలో బోధన సాగాలి. కానీ జిల్లాలోని ప్రైవేటు ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చిన్నారులు బ్యాగులతోనే తరగతులకు వెళ్తున్నారు. అక్షరం రాని ఆ పిల్లలకు రంగురంగుల పుస్తకాలను పాఠశాల యాజమాన్యాలు అంటగడుతున్నాయి.

**అవసరం లేని సిలబస్ రుద్ది..**

జిల్లాకు ఇటీవల 96 ప్రభుత్వ పూర్వ ప్రాథమిక విద్యాలయాలు మంజూరయ్యాయి. ఈ పాఠశాలల్లో చిన్నారులకు ఆటపాటలతో బోధన సాగిస్తున్నారు. కానీ ప్రైవేటు విద్యాలయాలు మాత్రం అవసరం లేకున్నా పిల్లలకు వివిధ రకాల పబ్లికేషన్స్ పుస్తకాలను అంటగడుతున్నాయి. నర్సరీ, ప్రీ ప్రైమరీ చదివే మూడేళ్ల పిల్లలకు 3 నుంచి 4 పుస్తకాలు ఉండే సెట్‌ను తీసుకోవాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. రూ.3 వేల నుంచి రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. రైటింగ్ బుక్స్, రైమ్స్ బుక్స్ పేరుతో సిలబస్‌ను రుద్దుతున్నారు. యూకేజీ పిల్లలకైతే 8 నుంచి 10 పుస్తకాల సెట్‌ను ఇస్తున్నారు. దీని ధర రూ.5 వేలుగా నిర్ణయించారు. సదరు పుస్తకాలను తాము నిర్ణయించిన చోటే కొనాలంటూ పాఠశాల యాజమాన్యాలు చెప్పడం గమనార్హం.

**బరువు పట్టించుకోవడంలే..**

స్కూల్ బ్యాగు బరువు నియంత్రణ చట్టం–2020 ప్రకారం ప్రీ ప్రైమరీ చిన్నారులకు అసలు బ్యాగే ఉండకూడదు. కానీ ప్రైవేటు విద్యాలయాల్లో ఇది అమలు కావడం లేదు. 1 నుంచి రెండో తరగతి పిల్లల బ్యాగు 2.2 కేజీలు, 3 నుంచి 5 తరగతి వారికి 2.5 కేజీల బరువు మించకూడదు. క్షేత్రస్థాయిలో చూస్తే ఇంతకుమించి బరువును విద్యార్థులు మోస్తున్నారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారుల చర్యలు శూన్యం. స్కూళ్ల నుంచి ముడుపులు అందుతుండటంతోనే అధికారులు మౌనం వహిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ప్లే వే పద్ధతిలోనే బోధించాలి. ప్రాథమిక విద్యార్థులకు ప్రభుత్వ సిలబస్ కవర్ చేస్తూ అదనపు విజ్ఞానం కోసం ఇతర పుస్తకాలను బోధించవచ్చు. కానీ పలానా పుస్తకాలనే కొనాలని ఒత్తిడి చేయొద్దు. ఆరు నుంచి పదో తరగతికి వరకైతే ఎన్‌సీఈఆర్‌టీ లేదా ఎస్‌సీఈఆర్‌టీ పుస్తకాలను మాత్రమే బోధించాలి. నిబంధనల ప్రకారం విద్యార్థుల బ్యాగు బరువు ఉండాలి.

## అడుగడుగు.. గుంతల మడుగు

-మొదటిపేజీ తరువాయి

పడుతున్నారు. ఇది ఇందల్‌వాయి మండలంలోని మల్లాపూర్ రోడ్డు. రాంపూర్ ఎక్స్ రోడ్డు నుంచి మల్లాపూర్, లోలం, ఎల్లారెడ్డిపల్లి కమాన్ వరకు మొత్తం గుంతలతో నిండి చిత్తడిగా మారింది. ప్రస్తుతం ఇందల్‌వాయి–ధర్పల్లి రహదారిలో లింగాపూర్ వంతెన వద్ద మరమ్మతుల దృష్ట్యా బస్సులు, ఇతర వాహనాలు ఇదే మార్గంలో నిజామాబాద్‌కు వెళు _న్నాయి. ఈ రోడ్డు దాటే వరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని డ్రైవింగ్ చేయాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. కాగా.. రెండేళ్ల కిందటే రూ.60 లక్షల నిధులతో ఈ రోడ్డు విస్తరణకు శిలాఫలకం వేసినా.. ఇప్పటికీ పనుల ప్రారంభానికి నోచుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

**పునర్నిర్మిస్తే మేలు..**

గుంతలతో కనిపిస్తున్న ఈ మార్గం దుబ్బాక నుంచి ధనంబండతండా వరకు ఉన్న పంచాయతీరాజ్ రోడ్డు. ధనంబండతండా నుంచి చేంగల్ వరకు మరో ఐదు కిలోమీటర్లు ఇదే పరిస్థితి. ధర్పల్లి పరిసర ప్రాంతాల ప్రజలు ఆర్మూర్ వెళ్లడానికి దీన్ని వినియోగిస్తారు. మొత్తం తొమ్మిది కిలోమీటర్ల రోడ్డు పునర్నిర్మిస్తే అనేక గ్రామాల ప్రజల ప్రయాణ కష్టాలు తీరుతాయి.

## ఇక పక్కాగా.. సన్నవడ్ల లెక్క

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయానికి పంపిస్తారు. దీంతో సన్నరకం సాగు వివరాలు పక్కాగా తెలియనున్నాయి. దుకాణదారులు ఈ ప్రక్రియను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అనేది మండల స్థాయి వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేస్తారు. ఇప్పటికే కొనుగోలు చేసిన వరి విత్తనాల రకాలను సైతం ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను ఏఈఓలు పంటల నమోదులో సరిచూసుకునే వెసులుబాటు ఉంటుంది. ఆన్‌లైన్‌లో విత్తన కొనుగోలు నమోదు చేయని రైతులు బోనస్‌కు దూరమయ్యే అవకాశం ఉంటుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

**కలిగే ప్రయోజనాలు..**

ఆన్‌లైన్ నమోదు ప్రక్రియతో జిల్లాలో ఎంత విస్తీర్ణంలో సన్నరకం వరి సాగవుతుందో ప్రభుత్వానికి స్పష్టమైన అంచనా వస్తుంది. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రణాళిక వేసుకోవచ్చు. ధాన్యం కొన్న వెంటనే బోనస్ సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేయవచ్చు. నకిలీ లెక్కలు చూపి బోనస్ కొట్టేసే దళారుల ఆటలకు ఈ విధానంతో పూర్తిగా అడ్డుకట్ట పడుతుంది. నూతన విధానంతో రైతులకు, అధికారులకు ఎంతో మేలు జరగనుంది. విత్తన దుకాణదారులు ప్రతి అమ్మకాన్ని ఆన్‌లైన్ చేయడం ద్వారా సాగు వివరాలు పారదర్శకంగా ఉంటాయి. అన్నదాతలు తప్పనిసరిగా విత్తన కొనుగోళ్ల వివరాలు నమోదు చేయించుకోవాలి.

## యాజమాన్య బదిలీలో మాయాజాలం

-మొదటిపేజీ తరువాయి

**ఎవరి పాత్ర ఎంత?**

అక్రమ మ్యుటేషన్ ఎమ్మార్వో, ఆర్డీవోకు తెలిసే జరిగిందా? లేదా మూడో వ్యక్తి ఎవరైనా పోర్టల్‌ను హ్యాక్ చేశారా? కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది కలిసి ఈ అక్రమానికి ఏమైనా పాల్పడ్డారా అనేది తేలాల్సి ఉంది. ఈ కోణంలో సైబర్ క్రైం, రెవెన్యూ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. ఇదే మాదిరిగా మరికొన్ని



మండలాల్లోనూ అక్రమాలు జరిగినట్లు తెలుస్తుండగా.. నోటీసులు ఇవ్వడానికి రంగం సిద్ధమైందని సమాచారం.

**అప్పటి నుంచే పెండింగ్‌లో..**

2017లో భూ ప్రక్షాళన అనంతరం అప్పటి ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అందుబాటులో తెచ్చింది. 2019 వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే వ్యవసాయ భూములు, ప్లాట్లు, ఇళ్ల రిజిస్ట్రేషన్‌లు జరిగేవి. 2020 తర్వాత నుంచి తహసీల్దార్ కార్యాలయాల్లో వ్యవసాయ భూములు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇళ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. నాలా అనుమతులు లేనివి, వ్యవసాయ భూముల్లో ప్లాట్లు చేసినవి, ఇంకా వివాదాలు ఉన్నవాటికి మ్యుటేషన్ (భూ యాజమాన్య హక్కుల బదిలీ) చేయకుండా 2020 నుంచే పెండింగ్‌లో ఉంచుతున్నారు. నిబంధనల ప్రకారం.. మ్యుటేషన్ చేయాలంటే ఆ భూమికి సంబంధించిన అన్ని రకాల పత్రాలను చూపాలి. ఎలాంటి వివాదాలు లేవని తేలాకే తహసీల్దార్ వేలిముద్ర ద్వారా ఆయా పత్రాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. అనంతరం ఆర్డీవో తన 'థంబ్' ద్వారా లాగిన్ అయి.. పత్రాలన్నీ సక్రమమేనని నిర్ధారించుకుని దస్త్రాన్ని ఆమోదిస్తారు. అలా మ్యుటేషన్ పూర్తవుతుంది. ఏమైనా అనుమానం ఉంటే అధికారులు మోకా మీద సైతం పరిశీలన చేస్తారు. ఇంత తతంగం ఉన్నా.. నందిపేట రెవెన్యూలో ఐదెకరాలకు మ్యుటేషన్ ఎలా జరిగిందనేది చర్చనీయాంశంగా మారింది.

# దేశంలో స్కూల్ డ్రాప్‌అవుట్లు తగ్గుముఖం



దేశంలోని పాఠశాల విద్యా వ్యవస్థలో 2025-26 విద్యా సంవత్సరంలో కీలకమైన పురోగతి నమోదైంది. ముఖ్యంగా విద్యార్థుల స్కూల్ డ్రాప్‌అవుట్ రేటు గణనీయంగా తగ్గగా, సెకండరీ స్థాయిలో చేరికలు, కొనసాగింపు రేట్లు మెరుగుపడ్డాయి. అలాగే దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల సంఖ్య తొలిసారిగా 1.02 కోట్ల మార్కును దాటింది. ఈ వివరాలను కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన యూడైస్ ప్లస్ (ఖఐ×ూజుం) 2025-26 నివేదిక వెల్లడించింది. నివేదిక ప్రకారం గత మూడు విద్యా సంవత్సరాలతో పోలిస్తే 2025-26లో విద్యార్థులు మధ్యలోనే చదువు మానేసే పరిస్థితి గణనీయంగా తగ్గింది.

**డ్రాప్‌అవుట్ రేటులో స్పష్టమైన తగ్గుదల**

ప్రిపరేటరీ స్థాయిలో 2024-25లో 2.3 శాతంగా ఉన్న డ్రాప్‌అవుట్ రేటు 2025-26లో 1.8 శాతానికి తగ్గింది. సెకండరీ స్థాయిలో ఇది 8.2 శాతం నుంచి 7 శాతానికి పడిపోయింది. అన్ని స్థాయిల్లోనూ ఈ తగ్గుదల కనిపించడం విద్యార్థులను చదువులో కొనసాగించే ప్రభుత్వ చర్యలు ఫలిస్తున్నాయని విద్యాశాఖ పేర్కొంది.

**కొనసాగింపు రేటు మెరుగుదల**

మిడిల్ స్థాయిలో విద్యార్థుల రిటెన్షన్ రేటు 82.8 శాతం నుంచి 83.7 శాతానికి పెరిగింది. సెకండరీ స్థాయిలో ఇది 47.2 శాతం నుంచి 51.9 శాతానికి చేరింది. అయితే ఫౌండేషన్, ప్రిపరేటరీ స్థాయిల్లో మాత్రం స్వల్ప తగ్గుదల నమోదైంది. అయినప్పటికీ గత మూడేళ్లలో నమోదైన పురోగతి కొనసాగుతోందని నివేదిక పేర్కొంది.

**సెకండరీ పాఠశాలల పెరుగుదలతో ప్రయోజనం**

దేశవ్యాప్తంగా సెకండరీ విద్య అందించే పాఠశాలల సంఖ్య పెరగడం వల్ల విద్యార్థులకు చదువు అందుబాటులోకి రావడంతో పాటు మధ్యలోనే చదువు మానేయకుండా కొనసాగించే అవకాశం పెరిగిందని విద్యాశాఖ తెలిపింది. ఇదే రిటెన్షన్ రేటు మెరుగుపడటానికి ప్రధాన కారణంగా పేర్కొంది. సెకండరీ స్థాయిలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో (+జు=) కూడా గణనీయంగా పెరిగింది. 2024-25లో 68.5 శాతంగా ఉన్న ఈ నిష్పత్తి 2025-26లో 71.7 శాతానికి చేరింది. దీంతో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నత తరగతుల్లో చేరుతున్నట్లు స్పష్టమవుతోంది.

**1.02 కోట్లకు చేరిన ఉపాధ్యాయుల సంఖ్య**

విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా పాఠశాల ఉపాధ్యాయుల సంఖ్య తొలిసారిగా 1.02 కోట్లను దాటింది. 2022-23తో పోలిస్తే 2025-26లో ఉపాధ్యాయుల సంఖ్య 8.3 శాతం పెరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఉపాధ్యాయుల పెరుగుదలతో విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి మెరుగుపడటంతో పాటు ప్రాంతాల మధ్య ఉన్న కొరతను తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుందని కేంద్ర విద్యాశాఖ తెలిపింది.

**పాఠశాల విద్య పనితీరు సూచీలో చండీగఢ్ అగ్రస్థానం**

ఇక కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన పర్‌ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ 2025-26 ప్రకారం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరులో చండీగఢ్ అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. చండీగఢ్ ఒక్కటే 'ఉత్తమ్-3' గ్రేడ్ సాధించింది. పంజాబ్, కేరళ, దిల్లీతో పాటు దాద్రా నగర్ హవేలీ-దమన్ అండ్ డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతం తదుపరి స్థాయిలో నిలిచాయి. అయితే ఏ రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతం కూడా అత్యున్నత 'ఉత్కర్ష్', 'ఉత్తమ్-1', 'ఉత్తమ్-2' గ్రేడ్లను అందుకోలేకపోయింది.

**జిల్లాల పనితీరులోనూ పురోగతి**

జిల్లాల వారీగా పరిశీలించినప్పటికీ అత్యున్నత 'ఉత్కర్ష్' గ్రేడ్ ఏ జిల్లాకూ దక్కలేదు. అయితే ఒక జిల్లా 'ఉత్తమ్-1', 19 జిల్లాలు 'ఉత్తమ్-2' గ్రేడ్ సాధించాయి. గత ఏడాదితో పోలిస్తే మంచి గ్రేడ్ సాధించిన జిల్లాల సంఖ్య పెరిగినట్లు నివేదిక తెలిపింది. మొత్తం 462 జిల్లాలు తమ పనితీరును మెరుగుపరుచుకోగా, వాటిలో 50 జిల్లాలు ఒక గ్రేడ్ నుంచి మరో మెరుగైన గ్రేడ్‌కు చేరుకున్నాయి. ఉత్తమ్-2 గ్రేడ్ సాధించిన జిల్లాల్లో ఢిల్లీ నుంచి నాలుగు, పంజాబ్ నుంచి ఏడు, కేరళ నుంచి మూడు, మహారాష్ట్ర నుంచి రెండు జిల్లాలు ఉన్నాయి. చండీగఢ్, డయ్యూ, హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్ కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి.

**70 సూచికల ఆధారంగా అంచనా**

పెర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో విద్యా ఫలితాలు, పాఠశాలలకు చేరువ, మౌలిక వసతులు, సమాన అవకాశాలు, పరిపాలన, ఉపాధ్యాయుల శిక్షణ వంటి ఆరు ప్రధాన విభాగాల్లోని 70 సూచికల ఆధారంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరును అంచనా వేశారు. జిల్లాల స్థాయిలో కూడా ఇదే తరహా ప్రమాణాలతో మూల్యాంకనం చేపట్టారు. ఏదేమైనా 2025-26 విద్యా సంవత్సరంలో డ్రాప్‌అవుట్ రేటు తగ్గడం, సెకండరీ స్థాయిలో చేరికలు పెరగడం, ఉపాధ్యాయుల సంఖ్య పెరగడం వంటి అంశాలు దేశ విద్యా రంగంలో సానుకూల మార్పులకు సంకేతాలుగా కేంద్ర విద్యాశాఖ నివేదిక పేర్కొంది.

# ముఖ్యమంత్రి పర్యటనలను మేము నియంత్రించాలా?



కరూర్ తొక్కిసలాటపై తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ బహిరంగ ప్రకటనలు చేయకుండా నిరోధించాలని డీఎంకే వేసిన పిటిషన్?పై మంగళవారం సుప్రీంకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. 'సీఎం పర్యటనలను మేము నియంత్రించాలా?' అని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశపౌరులందరికీ భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, దానిపై ఆంక్షలు విధించాలా? అంటూ ప్రశ్నించింది. సీఎం విజయ్? జులై 10న కరూర్ పర్యటనకు వెళ్లనున్నారు. తొక్కిసలాట సమయంలో మరణించిన వారి కుటుంబాలతో మాట్లాడనున్నారు. ఈ నేపథ్యంలోనే, సీఎం విజయ్?, మంత్రి అధవ్? అర్జున సహా ఇతర నిందితులు బహిరంగ ప్రకటనలు చేయకుండా నిరోధించాలని, బాధిత కుటుంబాలతో వారు జరిపే చర్చలను కూడా నియంత్రించాలని కోరుతూ డీఎంకే సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. అయితే ఈ పిటిషన్‌ను విచారించేందుకు జస్టిస్ కెవి విశ్వనాథన్, జస్టిస్ అలోక్‌ల ద్విసభ్య ధర్మాసనం నిరాకరించింది. దీనితో పిటిషనర్ తరఫు న్యాయవాది దీనిని ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరారు. అందుకు ధర్మాసనం అంగీకరించింది. అయితే చట్టప్రకారం అందుబాటులో ఉన్న ఇతర మార్గాలను ఆశ్రయించే స్వేచ్ఛను పిటిషనర్?కు కల్పించింది. గతేడాది కరూర్? తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో జులై 10న సీఎం విజయ్ కరూర్ తొక్కిసలాట మరణించిన వారి కుటుంబాలకు పరిహారం (ఎక్స్‌గ్రేషియా), కారుణ్య నియామక పత్రాలను పంపిణీ చేయాలని తలపెట్టారు. ఈ నేపథ్యంలోనే డీఎంకే ఈ అత్యవసర పిటిషన్?ను దాఖలు చేయడం గమనార్హం.

**కోర్టులో జరిగిన వాదోపవాదాలు**

డీఎంకే తరఫున సీనియర్ అడ్వకేట్ రంజిత్ కుమార్ తన వాదనలు వినిపించారు. తమిళనాడు మంత్రులు బహిరంగ ప్రకటనలు చేస్తూ, కరూర్ తొక్కిసలాట కేసుపై ఒక ప్రత్యేకమైన కథనాన్ని సృష్టిస్తున్నారు. ఇది ఈ కేసును సీబీఐకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘించడమే అవుతుందని అన్నారు. ఈ వాదనపై జస్టిస్ విశ్వనాథన్ స్పందిస్తూ, "ముఖ్యమంత్రి పర్యటనలను సుప్రీంకోర్టు నియంత్రించాలని, ఆయన రూట్ మ్యాప్‌ను న్యాయస్థానం ఖరారు చేయాలని మీరు కోరుకుంటున్నారా" అని ప్రశ్నించారు. దీనికి రంజిత్ కుమార్ వివరణ ఇస్తూ, తాము బాధితులకు పరిహారం అందించడాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే సీఎం, ఇతర మంత్రులు కేసు మెరిట్స్‌పై వ్యాఖ్యలు చేయకుండా నిలువరించాలని మాత్రమే కోరుతున్నామని చెప్పారు.

దీనిపై జస్టిస్ విశ్వనాథన్ స్పందిస్తూ, "అంటే వాక్ స్వాతంత్ర్యంపై మేము స్టే ఇవ్వాలని మీరు కోరుతున్నారా? వారి మాటలకు మీ మాటలతోనే సమాధానం ఇవ్వండి. సీబీఐ విచారణకు ఆదేశించిన కేసులో, ఒక రాజకీయ ప్రత్యర్థిని చేర్చి, ఒకదాని తర్వాత ఒకటిగా ఆదేశాలు జారీ చేయడానికి సుప్రీంకోర్టు ఎలా అనుమతిస్తుంది?"? అని ప్రశ్నించారు. బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్?గ్రేషియా, కారుణ్య నియామక ఉత్తర్వులు అందించడం వల్ల విచారణ ఎలా ప్రభావితం అవుతుంది? అని న్యాయమూర్తి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "మీరు బాగా ఆలోచించే ఈ పిటిషన్?ను వేశారా?" అని సీనియర్? అడ్వకేట్? రంజిత్ కుమార్?ను జస్టిస్? విశ్వనాథన్ ప్రశ్నించారు.

దీనికి రంజిత్ కుమార్ సమాధానమిస్తూ, విజయ్? ఈ కేసులో డ్యూయెల్ రోల్ పోషిస్తున్నారని అన్నారు. ఒక వైపు ఈ కేసులో నంబర్?-1 నిందితుడిగా ఉన్న విజయ్?, మరోవైపు ముఖ్యమంత్రిగా ఉండి బాధితులకు పరిహారం అందించడానికి సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే జస్టిస్ విశ్వనాథన్ ఆ వాదనలను అడ్డుకున్నారు. ఎఫ్ఐఆర్‌లోని నిందితుల పేర్లలో విజయ్ పేరు లేదని స్పష్టం చేశారు. "ఎవరు నంబర్ వన్ నిందితుడు మీ పిటిషన్‌లో కానీ, గత ప్రభుత్వం నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో గానీ విజయ్?ను నిందితుడిగా పేర్కొనలేదు. దయచేసి మీరు చెబుతున్న వివరాలను సరిచూసుకోండి" అని సూచించారు.

మరోవైపు రెస్పాండెంట్స్ (విజయ్ తరఫు న్యాయవాది) తరఫు సీనియర్ అడ్వకేట్ నీరజ్ కిషన్ కౌల్ మాట్లాడుతూ, కరూర్ తొక్కిసలాట కేసులో సీఎం విజయ్ నిందితుడు కాదని పేర్కొన్నారు. ఇది విన్న జస్టిస్ విశ్వనాథన్ డీఎంకే తరఫు న్యాయవాదితో మాట్లాడుతూ, "ఈ కేసులో నిందితులుగా ఉన్న కొందరు మంత్రులు మాత్రమే, ముఖ్యమంత్రి కాదు. మీరు కోర్టును రాజకీయ పోరాట వేదికగా ఎందుకు మారుస్తున్నారు? ఈ పిటిషన్?ను విచారణ చేయడానికి మేము సిద్ధంగా లేము. అందుకే పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచిస్తున్నాం" అని అన్నారు.

దీనితో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన జస్టిస్ (రిటైర్డ్) అజయ్ రస్తోగి నేతృత్వంలోని కమిటీ ముందు ఈ విషయాన్ని లేవనెత్తే అవకాశం ఇవ్వాలని రంజిత్ కుమార్ కోరారు. అలాగే కేసుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జునపై కోర్టు ధిక్కారణ పిటిషన్? దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ వాదనలు అన్నీ విన్న ధర్మాసన డీఎంకే పిటిషన్?ను కొట్టివేసింది.

## చాట్‌జీపీటీలో అంతరాయం..
## ఆగిపోయిన ఇమేజ్ జనరేషన్ సేవలు

ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వేదిక చాట్‌జీపీటీలో ఇమేజ్ జనరేషన్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా అంతరాయం ఏర్పడింది. మంగళవారం వినియోగదారులు ప్రాంప్ట్‌లు నమోదు చేసినప్పటికీ, ఇమేజ్‌లు జనరేట్ కాకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ సమస్యను గుర్తించామని, దీనిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపడుతున్నామని మాతృసంస్థ ఓపెన్‌ఏఐ వెల్లడించింది. ఉదయం నుంచి చాట్‌జీపీటీ ఇమేజ్ జనరేషన్ విభాగంలో అధిక సంఖ్యలో సాంకేతిక లోపాలు తలెత్తినట్లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన ఇంజినీర్లు సమస్యను చక్కదిద్దే ప్రక్రియను ప్రారంభించారు. ఈ అంతరాయం డాల్-ఈ ఆధారిత ఇమేజ్ క్రియేషన్ టూల్స్‌పై ప్రభావం చూపిందని, పరిష్కారానికి అవసరమైన చర్యలను తీసుకుంటున్నామని పేర్కొంది. కస్టమ్స్ జీపీటీ, చాట్‌జీపీటీ, ఫెడ్ రాంబ్ కోడెక్స్, ఇమేజ్ జనరేషన్, వర్క్ స్పేస్ అనలటిక్స్, కన్వర్సేషన్ సెర్చ్ వంటి సేవల్లో కూడా సమస్య వచ్చిందని కంపెనీ తెలిపింది. యూజర్ల నుంచి ఫిర్యాదులు అందినట్లు తెలిపింది. దీనిపై తమ బృందం పని చేస్తోందని పేర్కొంది. ఇప్పటికే చాట్ జీపీటీ సేవలను పునరుద్ధరించామని తెలిపింది. మిగిలిన సేవలను కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని కంపెనీ వెల్లడించింది. ఈ సాంకేతిక సమస్యపై డౌన్‌డెటెక్టర్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో వినియోగదారుల నుంచి భారీగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఒక్క భారతదేశంలోనే వందకు పైగా ఫిర్యాదులు నమోదైనట్లు సమాచారం. ఉచిత మరియు ప్రీమియం పెయిడ్ యూజర్లు అందరూ ఈ సమస్యను ఎదుర్కొన్నారు.

## ఒక్క కారు పాడైందని నిరూపించండి



దేశంలో 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఈ20) వినియోగం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయనే ఆరోపణలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తీవ్రంగా ఖండించారు. ఈ20 పెట్రోల్ కారణంగా కనీసం ఒక్క కారు పాడైందని నిరూపించాలని ఆయన విమర్శకులకు సవాల్ విసిరారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారాన్ని ఆయన "పెయిడ్ క్యాంపెయిన్"గా అభివర్ణించారు. ఇంధన దిగుమతుల కోసం దేశం ఏటా రూ. 22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని, ఇథనాల్ ఉత్పత్తి ద్వారా రైతులకు రూ. 45,000 కోట్ల అదనపు ఆదాయం లభిస్తోందని ఆయన వివరించారు. ఇంధన దిగుమతులను తగ్గించుకుంటూ, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వాడకాన్ని వేగవంతం చేస్తోంది. నిర్దేశించుకున్న గడువు కంటే ముందే, 2026 ఏప్రిల్ నాటికి ఈ20 లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం చెరకు పిప్పి, నూకలు, మొక్కజొన్నల నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. అయితే, ఈ మిశ్రమ పెట్రోల్ వాడకం వల్ల మైలేజీ తగ్గుతోందని, పాత వాహనాల ఇంజిన్లపై ఇది దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని సోషల్ మీడియా వేదికగా కొందరు వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం, వాహన తయారీ సంస్థలు ముక్తకంఠంతో తోసిపుచ్చుతున్నాయి. ఇథనాల్ కలపడం వల్ల మైలేజీలో 2 నుంచి 5 శాతం వరకు స్వల్ప తగ్గుదల ఉండవచ్చని, అంతకు మించి ఇంజిన్‌కు ఎలాంటి ప్రమాదం ఉండదని పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి గతంలోనే స్పష్టం చేశారు. మారుతి సుజుకి, టయోటా, హీరో మోటోకార్ప్ వంటి ప్రముఖ సంస్థలు సైతం ఈ20 వినియోగానికి మద్దతు తెలిపాయి. లక్షలాది పాత వాహనాలకు సర్వీసింగ్ నిర్వహించినా, ఇథనాల్ వల్ల తలెత్తిన సమస్యలు ఏవీ గుర్తించలేదని మారుతి సుజుకి వెల్లడించింది. కల్తీ ఇంధనం వల్ల పాడైన కారును చూపిస్తూ, అది ఈ20 ప్రభావమేనని ప్రచారం చేస్తున్న ఒక వైరల్ వీడియోను టయోటా సంస్థ ఇప్పటికే ఖండించింది.

## ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు




రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ మరో కీలక మైలురాయిని అధిగమించింది. ఇండోనేషియాకు సుమారు 200 మిలియన్ డాలర్ల (రూ.1,900 కోట్లు) విలువైన రెండు బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్యాటరీలను సరఫరా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం ఇరు దేశాల మధ్య జరిగిన పలు కీలక రక్షణ ఒప్పందాల్లో భాగంగా ఈ డీల్ ఖరారైంది. ఈ ఒప్పందంతో బ్రహ్మోస్ క్షిపణులను కొనుగోలు చేసిన మూడో విదేశీ కస్టమర్‌గా ఇండోనేషియా నిలిచింది. ఇప్పటికే 2022లో ఫిలిప్పీన్స్ మూడు బ్యాటరీల కోసం ఒప్పందం చేసుకోగా, ఈ ఏడాదే వియత్నాం కూడా బ్రహ్మోస్ కొనుగోలుకు అంగీకరించింది. తాజా ఒప్పందంతో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ తన రక్షణ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది. ఈ డీల్ కేవలం బ్రహ్మోస్ క్షిపణులకే పరిమితం కాలేదు. ఆస్త్రా ఎయిర్-టు-ఎయిర్ క్షిపణి వ్యవస్థలు, కీలకమైన రక్షణ సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, సముద్ర భద్రత వంటి అంశాలపై కూడా ఇరు దేశాలు అంగీకారానికి వచ్చాయి. గత ఏడాది నవంబర్‌లో జరిగిన ఇరు దేశాల రక్షణ మంత్రుల సమావేశంలోనే ఈ ఒప్పందాలపై చర్చలు మొదలయ్యాయి. భారత్‌కు చెందిన డీఆర్‌డీవో, రష్యాకు చెందిన ఎన్పీవో మషినోస్ట్రోయెనియా సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణిని అభివృద్ధి చేశాయి. ఇది భారత త్రివిధ దళాల్లోనూ సేవలందిస్తోంది. భారత్ మరో అరడజను దేశాలతో బ్రహ్మోస్ అమ్మకాలపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. సాధారణంగా ఒక బ్రహ్మోస్ బ్యాటరీలో 4 లాంచర్లు ఉంటాయి. ఒక్కో లాంచర్ పై 3 రెడీ టు ఫైర్ బ్రహ్మోస్ క్షిపణులు ఉంటాయి. ఆ లెక్కన ఒక బ్యాటరీలో మొత్తం 12 క్షిపణులు ఉంటాయి. వీటిని కేవలం 30 సెకన్ల వ్యవధిలోనే వేర్వేరు లక్ష్యాలపై ప్రయోగించవచ్చు.

## మెల్‌బోర్న్‌లో మోదీ మేనియా..



ప్రధాని నరేంద్ర మోదీ ఈ వారాంతంలో ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జూలై 9న జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' ప్రవాస భారతీయ కార్యక్రమానికి రికార్డు స్థాయిలో జనం హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ పర్యటనపై ఆస్ట్రేలియాలోని భారత సమాజంలో విపరీతమైన ఉత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాలోని భారత హైకమిషనర్ నగేష్ సింగ్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ పర్యటనకు సంబంధించిన కీలక విషయాలు వెల్లడించారు. "ప్రధాని మోదీకి ఇక్కడ విపరీతమైన ఆదరణ ఉంది. మార్వెల్ ఎరీనాలో జరిగే ఈవెంట్‌కు 25,000 నుంచి 30,000 మంది హాజరవుతారని భావిస్తున్నాం. కానీ డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. ఆస్ట్రేలియాలోని అన్ని రాష్ట్రాల నుంచి ప్రజలు తరలివస్తున్నారు. పరిమిత స్థలం కారణంగా చాలా మందికి అవకాశం కల్పించలేకపోయాం" అని ఆయన వివరించారు. కొన్నేళ్ల క్రితం సిడ్నీలో జరిగిన ఇలాంటి కార్యక్రమంలో నాటి ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్, మోదీని 'ది బాస్' అని సంబోధించిన విషయాన్ని నగేష్ సింగ్ గుర్తుచేశారు. ఈసారి మెల్‌బోర్న్ ఈవెంట్ అంతకుమించి విజయవంతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోదీతో పాటు ఆస్ట్రేలియా ప్రధాని కూడా ప్రసంగిస్తారని తెలిపారు. భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ వంటి విలువలపై ఆధారపడ్డవని, స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్‌ను ఇరు దేశాలు కోరుకుంటున్నాయని సింగ్ అన్నారు. పర్యటనలో భాగంగా ఇరు దేశాల ప్రధానులు వార్షిక సదస్సులో పాల్గొంటారు. అదేవిధంగా, క్రికెట్‌ను దాటి ఇతర క్రీడల్లోనూ సహకారాన్ని విస్తరించాలని రెండు దేశాలు భావిస్తున్నట్లు తెలిపారు. క్రీడా విజ్ఞానం, సాంకేతికత, నిర్వహణ వంటి అంశాల్లో పరస్పరం సహకరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. భారత్-ఆస్ట్రేలియా ద్వైపాక్షిక సంబంధాలు చాలా బలంగా ఉన్నాయని, దానిని 'క్వాడ్' కూటమితో పోల్చడం సరికాదని నగేష్ సింగ్ స్పష్టం చేశారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత వంటి రంగాల్లో ద్వైపాక్షిక సహకారం గణనీయంగా పెరుగుతోందని, క్వాడ్ అనేది నాలుగు దేశాలతో కూడిన ప్రత్యేక ఏర్పాటు అని ఆయన వివరించారు.

## సంపాదకీయం

# త్వరలో గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్

భారతీయులకు బంగారంపై ఉన్న మక్కువ, సెంటిమెంట్ ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. శుభకార్యం ఏదైనా, పండగ ఏదైనా సెంటిమెంట్‌గా కొనే పసిడి.. కాలక్రమేణా ఇళ్లలోని లాకర్లలోనో, బ్యాంకు బీరువాల్లోనో నిరుపయోగంగా ఉండిపోతుంది. దేశ ఆర్థిక చిత్రం పరంగా చూస్తే, ఈ నిర్ణయం అత్యంత కీలకం కానుంది. భారతదేశం ప్రతి ఏటా వందల టన్నుల బంగారాన్ని విదేశాల నుండి దిగుమతి చేసుకోవడం వల్ల భారీగా విదేశీ మారక ద్రవ్యం బయటకు వెళ్ళిపోతూ కరెంట్ అకౌంట్ డెఫిసిట్ పై ఒత్తిడి పెరుగుతోంది. మన దేశ సరిహద్దుల్లోనే ఇళ్లల్లో ఉన్న 30,000 టన్నుల బంగారంలో కేవలం 5 నుండి 10 శాతం భాగాన్ని చలామణిలోకి తీసుకురాగలిగినా.. రాబోయే ఐదేళ్లలో బంగారం దిగుమతులపై భారం సగానికి పైగా తగ్గుతుంది. ఇది అంతర్జాతీయ మార్కెట్లో భారత రూపాయి విలువను మరింత బలోపేతం చేయడానికి ఎంతో దోహదపడుతుంది.అంతర్జాతీయ మార్కెట్ నివేదికల ప్రకారం.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారతీయ కుటుంబాల వద్ద సుమారు 30,000 టన్నుల గృహ వినియోగ బంగారం నిద్రాణంగా ఉంది. అంతర్జాతీయంగా పసిడి ధరలు ఆకాశాన్ని తాకుతున్న ఈ తరుణంలో.. ఈ భారీ సంపదను దేశ ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన సరికొత్త ప్రణాళికను సిద్ధం చేస్తోంది. పెరిగిపోతున్న పసిడి ధరలు దేశ దిగుమతి బిల్లుపై , రూపాయి విలువపై తీవ్ర ప్రభావం చూపుతున్న సమయంలో, పాత గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ కు కీలక మార్పులు చేస్తూ కేంద్రం ఈ కొత్త సంస్కరణను తీసుకురాబోతోంది.ఈ పునరుద్ధరించిన కొత్త విధానాన్ని రాబోయే ఆగస్టు నాటికి దేశవ్యాప్తంగా అమల్లోకి తెచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కసరత్తు చేస్తోంది. నిజానికి, గతంలో 2015లోనే నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ గోల్డ్ మానిటైజేషన్ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ, అది ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. నాటి నుండి ఇప్పటివరకు దశాబ్ద కాలంలో కేవలం 39 టన్నుల బంగారాన్ని మాత్రమే ప్రభుత్వం ఈ పథకం కింద సేకరించగలిగింది. కఠినమైన బ్యాంకింగ్ నిబంధనలు, బంగారాన్ని కరిగించడానికి కస్టమర్లకు ఉండే సెంటిమెంట్ అడ్డంకులు, ప్యూరిటీ వెరిఫికేషన్ సెంటర్ల కొరత , అవగాహన లోపం దీనికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అందుకే ఈసారి సాంప్రదాయ బ్యాంకులపైనే కాకుండా, ఏకంగా జువెలర్స్ నే నేరుగా రంగంలోకి దించాలని కేంద్రం డిసైడ్ అయింది. ఈ కొత్త పాలసీలోని అత్యంత కీలకమైన మార్పు ఏంటంటే.. ఇకపై సామాన్య ప్రజలు తమ వద్ద ఉన్న నిరుపయోగ బంగారాన్ని డిపాజిట్ చేయడానికి బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. తాము క్రమం తప్పకుండా వెళ్లే, నమ్మకమైన స్థానిక జువెల వద్దకే నేరుగా వెళ్లవచ్చు.బంగారం వ్యాపారులే నేరుగా కస్టమర్ల నుంచి ఈ పసిడి డిపాజిట్లను సేకరించి, వాటిని ఒకచోట చేర్చే బాధ్యతను తీసుకుంటారు. తరతరాలుగా స్థానిక వ్యాపారులతో భారతీయ కుటుంబాలకు ఉండే సత్సంబంధాలను, నమ్మకాన్ని వాడుకోవడం ద్వారా ఈ స్కీమ్‌ను విజయవంతం చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. జువెలర్లను కలెక్షన్ అండ్ ప్యూరిటీ టెస్టింగ్ సెంటర్లు గా గుర్తించడం ద్వారా మౌలిక సదుపాయాల కొరతను అధిగమించవచ్చు. ఈ సరికొత్త వ్యూహం వల్ల అటు ప్రభుత్వానికి, ఇటు జువెలర్లకు , సామాన్య వినియోగదారులకు ముగ్గురికీ లాభం చేకూరనుంది . దేశీయంగానే పాత బంగారం రీసైక్లింగ్ ద్వారా అందుబాటులోకి రావడం వల్ల జువెలర్లకు విదేశాల నుంచి కొత్త బంగారాన్ని దిగుమతి చేసుకునే సోర్సింగ్ ఖర్చులు , ప్రీమియంలు భారీగా తగ్గుతాయి. ఫలితంగా దేశీయ మార్కెట్లో బంగారం కొరత తగ్గుతుంది. మరోవైపు, ఇళ్లలో లాకర్లకే పరిమితమై ఎలాంటి ఆదాయాన్ని ఇవ్వని బంగారానికి ప్రభుత్వం బాండ్ల రూపంలో వార్షిక వడ్డీ కల్పిస్తుంది కాబట్టి, సామాన్య ప్రజలకు ఇది ఒక అద్భుతమైన అదనపు ఆదాయ వనరుగా , సురక్షితమైన పెట్టుబడిగా మారుతుంది. డిపాజిట్ గడువు ముగిసిన తర్వాత అంతే బరువు గల స్వచ్ఛమైన బంగారాన్ని లేదా నాటి మార్కెట్ ధర ప్రకారం నగదును పొందే వెసులుబాటు కూడా ఉంటుంది. రాబోయే ఆగస్టులో ప్రారంభం కానున్న ఈ సరికొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీ పాత లోపాలను అధిగమించి ఏ మేరకు సక్సెస్ అవుతుందనేది ఇప్పుడు వ్యాపార వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. సాంప్రదాయకంగా గోల్డ్ లాకర్ సెంటిమెంట్ ను, ఆభరణాల రూపాన్ని మార్చడానికి ఇష్టపడని భారతీయ కుటుంబాలు.. ప్రభుత్వం కల్పిస్తున్న లీగల్ గ్యారెంటీని, జువెలర్ల ద్వారా లభించబోయే సులువైన డిపాజిట్ ప్రక్రియను ఏ మేరకు అందిపుచ్చుకుంటాయో వేచి చూడాలి. ఈ పథకం గనుక క్షేత్రస్థాయిలో విజయవంతమైతే.. భారత ఆర్థిక వ్యవస్థకు సరికొత్త 'పసిడి వెలుగులు' రావడం ఖాయమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఐశ్వర్యం నీడలో అప్పుల బతుకులు!

సంపద పోగుపడుతోంది, సామాన్యుల సంక్షేమం సన్నగిల్లుతోంది! వృద్ధిరేటు, ద్రవ్యోల్బణం శాతాలు మొదలైన స్థూల ఆర్థిక సూచికలు భారత ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యదాయకంగా, పురోగమన పథంలో ఉన్నదని మనకు విదితం చేస్తాయి. సగటు కుటుంబ బడ్జెట్‌ను పరిశీలించండి. స్థూల ఆర్థిక సూచికలు ఆవిష్కరిస్తున్న దృశ్యానికి భిన్నమైన వాస్తవ చిత్రం మనకు కనపడుతుంది. స్పష్టంగా చెప్పాలంటే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఏమంత శ్రేయోదాయకంగా లేదు. సంపద సృష్టికర్తలైన అత్యధిక ప్రజలకు నిజమైన సంక్షేమం లభించడం లేదు. గత పన్నెండు సంవత్సరాలుగా ఆర్థిక వ్యవస్థ సృష్టిస్తున్న సంపద, వ్యక్తిగత కొనుగోలు శక్తి-- ఒక వ్యక్తి తన ఆదాయంతో సమకూర్చుకోగల సరుకులు, సేవలు-- మధ్య అతి ముఖ్యమైన లంకె తెగిపోయింది. అనేక వృత్తులు, ఉద్యోగాలలో వాస్తవ వేతనాలు (ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు చేసినవి) పెరగలేదు. అసంఖ్యాక శ్రామిక కుటుంబాలు తమ జీవన వ్యయాలకు రుణాలు తీసుకోవల్సిన అగత్యంలో ఉన్నాయి. ఇదొక నిష్ఠుర నిజం. క్రెడిట్ కార్డు రుణాలపై ఆధారపడుతున్న వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అంతకంటే ముఖ్యంగా పదే పదే ఆ రుణాలు తీసుకోవడమూ పెరుగుతోంది. బంగారు ఆభరణాలు మొదలైన స్త్రీ ధనాన్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడమూ విరివిగా జరుగుతోంది. స్తంభించిన వేతనాలు, పెరుగుతున్న వినియోగ వ్యయాలకు మధ్య అంతరాన్ని పూడ్చుకునేందుకు రుణాలు చేయడం తప్పనిసరి అయిపోయింది. వర్తమాన జీవన వాస్తవమిది. మన సమాజంలో ఇప్పుడు వేతన--రుణ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉన్నది ఆ కఠోర వాస్తవం స్పష్టం చేస్తోంది. వేతనాలు వస్తున్నాయి. అవి సరిపోవడం లేదు. అప్పులు చేయడం అనివార్యమవుతోంది. విశేషమేమిటంటే అవి సులభంగా లభిస్తున్నాయి. వాటిని తీర్చడమే సమస్యవుతోంది. వేతన ఆదాయం జీవన వ్యయాలకు సరిపోకపోవడమే అందుకు కారణం. తత్ఫలితంగా శ్రామిక శ్రేణులు అపాయకరమైన ఆర్థిక దుస్థితిలోకి జారిపోతున్నాయి. భారతీయ కార్మికుల ఆర్థిక ఇక్కట్లకు ధరల పెరుగుదలను కారణంగా చూపడం సమంజసం కాదు. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా చమురు సరఫరాలకు అంతరాయం కలగడంతో ధరలు పెరిగిన మాట నిజమే. అయితే మనుగడకు రుణాలు తీసుకోవల్సిన అగత్య మేర్పడడానికి కారణం అది మాత్రమే కాదు. జాతి సంపద సృష్టి అవుతున్న, పంపిణీ జరుగుతున్న తీరు తెన్నులే ఆ అసంగత పరిస్థితికి కారణాలని చెప్పి తీరాలి. ఆర్థిక వ్యవస్థ సుస్థిరంగా పురోగమిస్తోంది. స్టాక్ మార్కెట్ సూచీలు సదా ఊర్ధ్వ దిశలో ఉంటున్నాయి. అయితే పెరుగుతున్న జాతి సంపద, దానిని సృష్టించడంలో కీలకపాత్ర వహిస్తున్న శ్రామిక శ్రేణులకు సక్రమంగా, న్యాయబద్ధంగా పంపిణీ అవుతుందా? లేదు అనేదే కచ్చితమైన సమాధానం. వేతన అంతరాలు సుదీర్ఘకాలం కొనసాగితే దాని ప్రభావం స్థూల ఆర్థిక వ్యవస్థపై కూడా ఉంటుందనే వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. వేతనాలు బెత్తెడుగా ఉండిపోవడం, వ్యయాలు బారెడు కావడం వల్లే భారతీయ కుటుంబాల నికర పొదుపు మొత్తాలు రికార్డు స్థాయిలో తగ్గిపోతున్నాయి. స్థూల జాతీయ వినియోగ ఆదాయం (జీఎన్‌డీఐ)లో 7 నుంచి 8శాతంగా ఉండే ఈ పొదుపు మొత్తాలు 2022--23 ఆర్థిక సంవత్సరంలో 5.2శాతానికి తగ్గిపోయాయి. అయితే స్థిర, చరాస్తులు తాకట్టు పెట్టి తీసుకునే రుణాలు 2014లో 3శాతం నుంచి 2023లో 5.7శాతానికి పెరిగాయి. ఫలితంగా చెల్లించవలసిన అప్పుల మొత్తాలు కూడా గణనీయంగా పెరిగిపోయాయి. కోవిడ్ ఉపద్రవంలో కుదేలయిన దేశ ఆర్థిక వ్యవస్థ ఆ తరువాత బాగా కోలుకున్నదనడంలో సందేహం లేదు. అయితే ఈ ఆర్థిక పునరుద్ధరణ వేతనాల నైష్పత్తిక పెరుగుదల వల్ల కాకుండా కార్పొరేట్ లాభాల పెరుగుదల వల్లే అన్నది ఒక చేదు సత్యం. 2014--25 సంవత్సరాల మధ్య అనియత కార్మికుల వాస్తవ వేతనాల వార్షిక పెరుగుదల




రేటు 1.5శాతం కంటే తక్కువగా ఉన్నది. ఈ వేతన అణచివేతకు తోడు పట్టణ ప్రాంతాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కొరవడడంతో శ్రామిక శ్రేణుల జీవన పరిస్థితులు మరింత అధ్వానమయ్యాయి. పైగా 2018--19 సంవత్సరం నుంచి తిరోగమన వలసలు (ఉద్యోగాలు హరించుకుపోవడం, ఉపాధి అవకాశాలు మృగ్యమవడంతో పట్టణాలు, నగరాలకు వలసలు వచ్చినవారు తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లిపోవడం) పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే వ్యవసాయేతర రంగాల నుంచి వ్యవసాయరంగ ఉపాధులకు లక్షలాది శ్రామికులు తిరిగి వెళ్ళిపోతున్నారు. వేతనాల పెరుగుదలకు ప్రత్యామ్నాయంగా రుణలబ్ధి అవకాశాలు ఇతోధికంగా పెరిగాయి. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి అదెంతవరకు ఉపకరిస్తుంది? సమాధానం స్పష్టమే. వేతనాలు పెరగకపోయినా రుణలబ్ధి అవకాశాలు ఇతోధికమవడంతో వినియోగదారు రుణాల స్వభావం మౌలికంగా మారిపోయింది. కుటుంబ రుణాలు ఇతోధికంగా పెరిగిపోవడం కంటే శ్రామిక ప్రజలు తమ జీవన వ్యయాల కోసం గణనీయంగా ఆ రుణాలపై ఆధారపడుతున్న పరిస్థితే బాగా కలవరపరుస్తోంది. ఇది దేశానికి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని ఆర్థిక నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఈ అత్యవసర రుణాలు దేశ ప్రగతికి ఆటంకమవుతాయని పలువురు హెచ్చరిస్తున్నారు. సంప్రదాయంగా భారతీయ కుటుంబాలు తమకు డబ్బు అవసరమయినప్పుడు గృహాలు, పొలాలు, బంగారం మొదలైన వాటిని తనఖా పెట్టడం పరిపాటి. దీనివల్ల వారి తక్షణావసరాలు తీరడంతో పాటు స్థిర, చరాస్తుల రూపంలో భద్ర భవిష్యత్తును సమకూర్చుకునేందుకు కూడా దోహదం జరిగేది. మనుగడ కోసమే రుణాలు తీసుకోవలసిరావడం పరిస్థితులను సంక్లిష్టం చేస్తోంది. సురక్షితం కాని వ్యక్తిగత రుణాలు, వినియోగదారు రుణాల వార్షిక పెరుగుదల రేట్లు ఇటీవలి సంవత్సరాలలో 22 నుంచి 25శాతానికి పెరిగాయని ఆర్థిక సుస్థిరతపై ఆర్బీఐ (భారతీయ రిజర్వ్ బ్యాంక్) నివేదికలు వెల్లడించాయి. క్రెడిట్ కార్డులపై రుణాలు తీసుకోవడం, ఆభరణాలు మొదలైనవి తాకట్టు పెట్టి అప్పులు చేయడమనేది బాగా పెరిగిపోయింది. అయితే ఈ రుణాలు తిరిగి చెల్లించడం అంత చురుగ్గా జరగడం లేదు. ఫలితంగా వెండి, బంగారు ఆభరణాలకు సంబంధించి, చెల్లించని రుణాల మొత్తం రూ. 3.38 లక్షల కోట్లకు పెరిగిందని ఆర్బీఐ నివేదికలు వెల్లడించాయి. ఏటా ఈ రుణ బాకీల మొత్తం భారీ స్థాయిలో పెరుగుతూనే ఉన్నది. శ్రామిక కుటుంబాలు అధిక వడ్డీలతో సమకూర్చుకుంటున్న స్వల్పకాలిక రుణాలను తమ తక్షణావసరాలకు వినియోగించుకుంటున్నాయి. ఈ రుణాలను అవి తమ భావి ఆర్థిక స్తోమత భరోసాతోనే తీసుకుంటున్నాయనేది గమనార్హం. రేపో, మాపో లేదా ఆ తరువాతో తప్పకుండా అప్పు తీర్చగలమనే విశ్వాసంతోనే శ్రామిక కుటుంబాలు ఇలా రుణగ్రస్తమవుతున్నాయి. ఇదొక అవివేక వ్యవహారం. ఎందుకని? ఈ తరహా రుణాలు దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను నిర్లక్ష్యం చేయడమే, సందేహం లేదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే శ్రామిక కుటుంబాల శ్రేయస్సుకు ఈ రుణాలు తోడ్పడవు. అప్పు చేసి పప్పు కూడు లాంటి ఈ రుణాలు, ఆదాయం పెరుగుదలతో సమకూరే ఆర్థిక భద్రతను ఇవ్వలేవు. ఒక స్థిరమైన సామాజిక భద్రతా వలయాన్ని సమకూర్చవు. ఇటువంటి సులభ రుణాల వల్ల శ్రామిక కుటుంబాల ఆర్థిక నష్టాలు రెట్టింపు అవుతాయి. ఈ కఠోర సత్యంతో పాటు వాస్తవ వ్యవసాయ వేతనాల వార్షిక పెరుగుదల 1శాతం కంటే తక్కువగా ఉందనే యథార్థాన్ని కూడా మనం పరిగణనలోకి తీసుకోవల్సి ఉన్నది. ఈ వాస్తవాలు స్పష్టం చేస్తున్నదేమిటి? దేశ ఆర్థిక వ్యవస్థ ఒక తీవ్ర సంక్షోభం ముంగిట ఉందనే కాదూ? దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి పథంలో ఉన్నదని స్థూల ఆర్థిక సూచికలు స్పష్టం చేస్తున్నాయి. నిజమే. అయితే ఆ వృద్ధి సమరీతిలో లేదు. ఈ అసమాన వృద్ధి నుంచి సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి మనం పురోగమించాలి. ఇది జరగాలంటే సరఫరా సంబంధిత ప్రోత్సాహకాల (కార్పొరేట్ పన్ను కోతలు, మూలధన రాయితీలు వగైరా)కు స్వస్తి చెప్పాలి. వాటికి బదులుగా శ్రామిక శ్రేణులకు శ్రేయస్సును సమకూర్చే విధానాలకు ప్రాధాన్యమివ్వాలి. ఇది తప్పనిసరి. కార్పొరేట్ సంస్థలకు సమకూర్చిన లబ్ధి పారిశ్రామిక ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంపొందించిందే కానీ, శ్రామిక శ్రేణుల వేతనాలలో వాస్తవ పెరుగుదలకు దోహదం చేయలేదు. తప్పనిసరి వినియోగ వస్తువులు, నిత్యావసర సేవలపై వస్తు సేవల పన్ను (జీఎస్టీ)ను హేతుబద్ధీకరించాలి. ప్రాథమిక మానవ అవసరాలను తీర్చే ఆ సరుకులు, సేవలు శ్రామిక కుటుంబాలతో సహా సమస్త అల్పాదాయ వర్గాల వారికి అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి. శ్రామిక శ్రేణులపై పన్నుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రగతిశీల ప్రత్యక్ష పన్నులపై మరింతగా ఆధారపడేందుకు ప్రభుత్వం సుముఖత, సంసిద్ధత చూపాలి. ఇందులో భాగంగా శ్రమ--సాంద్ర సూక్ష్మ, చిన్న తరహా, మధ్యతరహా పరిశ్రమలను పునశ్శక్తిమంతం చేయాలి. భారీ ఉపాధి అవకాశాలు కల్పించే ఈ ఎమ్ఎస్ఎమ్ఈ రంగాన్ని పూర్తిస్థాయిలో పునరుజ్జీవింప చేసినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ సకల జనులకు శ్రేయోదాయకంగా పురోగమిస్తుంది. విస్మరించకూడని, తక్షణమే చేపట్టవలసిన మరో చర్య జాతీయ కనీస వేతనం పెంపుదల. ఇది లక్షలాది కార్మికులకు ఆర్థిక భద్రతను సమకూర్చుతుంది. ఉత్పాదకత పెరిగి ఆర్థిక వ్యవస్థ పురోగతి వేగవంతమవుతుంది. ఆరోగ్య భద్రత, విద్యారంగా లకు బడ్జెట్ కేటాయింపులను విధిగా పెంచి తీరాలి. విద్యా వైద్యరంగాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక నష్టాలు చవిచూస్తున్నాయి. ఆ నష్టాలను భరించడం తమకు మోయలేని భారమని అనేక రాష్ట్రాల పాలకులు సణుగుతున్నారు. కనుక కేంద్ర ప్రభుత్వమే ఆ నష్టాలను భరించేందుకు ముందుకు రావాలి. ఇది జరిగితే ఆరోగ్య భద్రత, పిల్లల విద్యా సదుపాయాల విషయంలో కుటుంబాలకు ఆర్థికభారం తగ్గుతుంది. తమ ఆదాయాన్ని ఇష్టానుసారం వ్యయం చేయగల వెసులుబాటు వాటికి లభిస్తుంది. ఇటువంటి మార్పుతో మనుగడ కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నుంచి శ్రామిక కుటుంబాలు బయటపడతాయి.

# సియా మహానటి.. స్నాప్ చాట్‌లో దొరికిపోయిన చేతన్

**జైపూర్ :** ఆమె అమాయకురాలు కాదు. మహానటి.. కుటుంబ సభ్యుల ముందు నటించింది. కేతన్ అగర్వాల్ ముందు నటించింది. అతడు దగ్గరనుంచి కోటి రూపాయలు డబ్బు తీసుకుంది. కేతన్ అగర్వాల్ తల్లిదండ్రుల ముందు కూడా నటించింది. అతడిని రెండుసార్లు కోటకు తీసుకెళ్లింది. రెండుసార్లు కూడా అతడిని చంపే ప్రయత్నం విఫలమైంది. మూడోసారి బాలిదాకా వెళ్లాలి అనుకుంది. కానీ ఆ ప్లాన్ ఫ్లాఫ్ అయింది. చివరికి తన నటన కౌశలాన్ని ప్రదర్శించి కాబోయే వాడిని కోటకు తీసుకెళ్లింది. తన ప్రేమికుడితో లేపేసింది.మూడో కంటికి తెలియకుండా చంపేశాం కాబట్టి ఇబ్బంది లేదు.. దొరికిపోయే అవకాశం లేదు అనుకుంది సియా. కానీ చేసిన ఘోరం.. ఎప్పటికీ దాగదు. ఒక చిన్న ఆధారం సియాను పట్టించింది. ఆమె ప్రియుడిని దొరికేలా చేసింది. ఆ తర్వాత ఈ కేసును ప్రత్యేక పోలీసుల బృందం దర్యాప్తు చేయడం మొదలుపెట్టింది. ఈ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సియా కేతన్ నుంచి కోటి రూపాయలు వసూలు చేయడం.. వాటిని తన ప్రియుడు చేతన్ కు ఇవ్వడం.. చేతన్ కూడా కేతన్ అగర్వాల్ ను చంపే క్రమంలో తన ఫోన్ వాడకపోవడం.. తన కారును పక్కనపెట్టి వేరే వ్యక్తి బైక్ ఉపయోగించడం.. తన దగ్గర పనిచేస్తున్న వ్యక్తి ఫోన్ వాడటం వంటివి చేశాడు. దీంతో ఈ కేసులో బలమైన ఆధారాలు పోలీసులకు లభించాయి. దీనికి తోడు సియా వాడిన స్పై ఫోన్.. కోడింగ్ లాంగ్వేజ్ వంటివి పోలీసులకు అనుమానం కలిగించాయి. ఆ తర్వాత వాటిని డీకోడ్ చేస్తుంటే అసలు విషయాలు వెలుగు చూస్తున్నాయి.ఇప్పటిదాకా స్పై ఫోన్.. ఇతర ఆధారాలు మాత్రమే పోలీసులు సేకరించగలిగారు. తాజాగా సియా స్నాప్ చాట్ లో జరిపిన ఓ సంభాషణ ఆమెను అడ్డంగా దొరికేలా చేసింది. స్నాప్ చాట్ లో సియా తన స్నేహితురాలికి వివాహ ఆహ్వానాన్ని పంపించింది. గెస్టులకు ఇచ్చే ఇంటర్ టికెట్ బుక్ చేసేందుకు ఆధార్ కార్డు పంపాలని ఆమెను కోరింది.. అయితే ఇక్కడ అసలు ట్విస్ట్ చోటు చేసుకుంది. ఎందుకంటే ఈ పెళ్లి జరగదని సియాకు తెలుసు. అదే విషయాన్ని స్నాప్ చాట్ లో ఆమె పేర్కొంది.. అంతేకాదు ఎలాగైనా సరే కేతన్ అడ్డు తొలగించుకోవాలని.. అతని శాశ్వతంగా వదిలించుకోవాలని సియా భావించింది. అందువల్లే స్నాప్ చాట్ లో ఈ పని చేసింది. వాస్తవానికి కేతన్ అంటే సియాకు ఇష్టం లేకపోయినప్పటికీ.. కుటుంబ సభ్యులు తీసుకురావడంతో ఆమె ఈ పని చేసినట్టు తెలుస్తోంది.. ఇప్పటికే సియా, చేతన్ ఫోన్ కాల్స్ ను పోలీసులు లోతుగా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్న సియా, చేతన్.. ఇప్పటికే అనేక విషయాలను చెప్పారు. ఇంకా ఈ కేసులో మరిన్ని నిజాలను రాబట్టడానికి పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.

### కేతన్ తాత మృతి

నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకోవాలి అనుకున్నాడు. పెళ్లి కోసం భారీగా ఏర్పాట్లు చేసుకున్నాడు. దానికోసం భారీగా ఖర్చు పెట్టాడు. ఏకంగా 17 కోట్లు పెట్టి రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్ ప్రాంతంలో ఒక అత్యంత విలాసవంతమైన హోటల్ బుక్ చేసుకున్నాడు. తన పెళ్లికి వచ్చే అతిథులను తీసుకురావడానికి హెలికాప్టర్లను బాడుగకు మాట్లాడుకున్నాడు.. అప్పట్లో ఎంగేజ్మెంట్ కూడా చాలా గట్టిగా చేసుకున్నాడు. బిజినెస్ సర్కిల్స్ మొత్తం తన గురించి మాట్లాడుకునేలాగా చేశాడు.చిన్న వయసులోనే స్థిరాస్తి వ్యాపారం లోకి వచ్చి భారీగా సంపాదించాడు. తన జీవితంలోకి వచ్చే అమ్మాయి గురించి గొప్ప గొప్ప కలలు కన్నాడు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ఆ తర్వాత అతడి జీవితం మరో విధంగా మారింది. విధి పగబట్టింది. కాబోయే భార్య అతడిని చంపేసింది. పైగా ఆమెకు మరొక వ్యక్తితో సంబంధం ఉంది. తన ప్రేమికుడితో కలిసి తనకు కాబోయే భార్య తనను చంపేస్తుందని అతడు ఊహించలేదు. రెండుసార్లు తనను చంపే ప్రయత్నం విఫలమైందని అతడు చనిపోయిన తర్వాత తెలుసుకున్నాడు. అయినప్పటికీ జరగాల్సిన ఘోరం జరిగిపోయింది.ఇదంతా కూడా ఇటీవల కాలంలో మనం చూస్తున్న.. చదువుతున్న కేతన్ అనే స్థిరాస్తి వ్యాపారికి సంబంధించిన దీనగాథ. అతడు పోయిన బాధ నుంచి ఇంకా కుటుంబం తేరుకోలేదు. ఆ కేసు ఇంకా విచారణ దశలో ఉంది. రకరకాల మలుపులు తిరుగుతోంది. అతడు చనిపోయిన విషాదం గుండెను మెలి తిప్పుతుండగానే.. కేతన్ కుటుంబంలో మరో విషాదం చోటు చేసుకుంది.కేతన్ తాత దేవిచంద్ అగర్వాల్ అనారోగ్యంతో కన్నుమూశారు. కేతన్ చనిపోయిన దగ్గరనుంచి ఆయన ఆరోగ్య పరిస్థితి దారుణంగా మారిపోయింది. శనివారం రాత్రి అతనికి గుండెపోటు రావడంతో చనిపోయారు.. దీంతో కేతన్ కుటుంబం మరింత విషాదంలో కూరుకుపోయింది. కొడుకు మరణం.. తండ్రి మరణం.. ఇవన్నీ కూడా కేతన్ అగర్వాల్ తండ్రికి నరకం చూపిస్తున్నాయి. ఆయన విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టిస్తోంది.

# కాళేశ్వరం దోషులను శిక్షించండి కానీ ప్రజలను కాదు.

**రైతులను శిక్షించే అధికారం నీకు లేదు రేవంత్ రెడ్డి.**

**ఎల్ నినో వల్ల కరువు వస్తె హైదరాబాద్ కి తాగునీళ్లు కూడా ఉండవు.**

**బేషజాలకు పోకుండా పంపింగ్ మొదలుపెట్టాలి.**



**హైదరాబాద్ :** కాళేశ్వరంపై కమిటీలు, కమిషన్ల రూపంలో చర్చోపచర్చలు జరిగాయి అవి పక్కన పెడితే. కన్నెపల్లి పైన ఉన్న అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి డ్యాములు, పంప్ హౌస్లు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి. కన్నేపల్లి పంప్ హౌస్లో అడ్వాంటేజ్ ఏంటంటే 50 వేల క్యూసెక్కుల నీళ్లు వచ్చిన పంప్ హౌస్ లోపలికి నీళ్లు వస్తాయి. వాటిని పంప్ చేయవచ్చని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు.
సోమవారం అయన మీడియాతో మాట్లాడారు.
ఈటల మాట్లాడుతూ ఇప్పుడు లక్ష క్యూసెక్కుల నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయని వార్తలు వస్తున్నాయి.. మరోపక్క కరువు రాబోతుంది అనే వార్తలు కూడా వస్తున్నాయి కాబట్టి. బేషజాలకు పోకుండా.. ఎవరిది తప్పు.. ఎవరు దుర్మార్గులు.. అని చర్చ పెట్టకుండా.. కోట్ల రూపాయలతో కట్టబడ్డ ప్రాజెక్టులను ఉపయోగించుకోవాలి. వర్షాలు లేక రైతు విత్తనాలు కూడా వేసుకోలేని పరిస్థితి ఉంది. హైదరాబాదు లాంటి నగరాలు తాగే నీటి కోసం కృష్ణా గోదావరి మీదనే ఆధారపడి ఉన్నాయి. కాబట్టి నీళ్లను పంప్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. అటు ప్రభుత్వం ఇటు బిఆర్ఎస్ నాయకులను చూసాము ఇప్పుడు కావాల్సింది విమర్శలు కాదు. ప్రాజెక్టు కుంగిపోయింది, నీళ్లు నిలవనిది వాస్తవం. కన్నేపల్లి కెపాసిటీ 2 ఎంఅ లు అంటే ఇరవై ఐదు వేల క్యూసెక్కుల నీళ్లు వస్తె పని చేస్తాయి కాబట్టి వెంటనే పంపింగ్ మొదలు పెట్టాలి. విచారణ జరిపించండి దోషులను శిక్షించండి కానీ ప్రజలను శిక్షించవద్దు. తెలంగాణ ప్రజలను రైతాంగాన్ని శిక్షించే అధికారం నీకు లేదు. రేవంత్ రెడ్డి విశాల దృక్పథంతో ఆలోచన చేయండి. ఆ ప్రభుత్వం చేసింది కాబట్టి నేను చేయను అనే పద్ధతి తప్పు. ఆరోగ్యశ్రీ పథకాన్ని అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన మంచి పథకం కాబట్టి అన్ని ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. పంట కొనుగోలు కోసం డి సెంట్రలైజ్డ్ పర్చేజ్ సిస్టం ని ఏ ప్రభుత్వం వచ్చినా అమలు చేస్తున్నాము. ఫీజు రీయింబర్స్ ఆచరిస్తున్నాం. అలాగే కాళేశ్వరం పథకం కూడా వినియోగించుకోవాలని అన్నారు. కాలేశ్వరం కుంగిపోయినది ఒక్క బ్యారేజ్ మాత్రమే కాదు దానిలో చాలా ప్యాకేజీలు ఉన్నాయి.. అది కుంగిపోయిందని పేరు చెప్పి మిగతా వాటిని కూడా వినియోగించుకోకపోవడం సరికాదు. మూర్ఖంగా వ్యవహరించవద్దు. తక్షణమే రిపేర్ చేసి నీళ్లు పంపు చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

# దేశభక్తి నినాదం కాదు త్యాగంలోనే కన్పిస్తోంది

**శ్యామా ప్రసాద్ ముఖర్జీ మరణమే నిదర్శనం!**

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

**హైదరాబాద్ :** బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖర్జీ త్యాగం దేశభక్తుల హృదయాల్లో శాశ్వతంకొంతమంది పదవుల కోసం రాజకీయాలు చేస్తారు. రాజకీయాలను దేశసేవకు సాధనంగా చేసుకున్న మహనీయుడు ముఖర్జీ. శ్యామా ప్రసాద్ ఆశయాలను తూ.చ తప్పక అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా,స్టార్టప్ ఇండియా ముఖర్జీ ఆకాంక్షలేదళారీ వ్యవస్థ లేకుండా లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న మోదీ సర్కార్. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.దేశం కోసం మాట్లాడినవారు ఎందరో ఉన్నారు. దేశం కోసం ప్రాణం ఇచ్చినవారు చాలా కొద్దిమంది ఉంటారు. అందులో శ్యామా ప్రసాద్ ముఖర్జీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. దేశం కోసం బలిదానం చేసిన మహనీయుల త్యాగాన్ని మరచిపోయిన జాతి తన భవిష్యత్తును కూడా కోల్పోతుందనే విషయాన్ని గుర్తు చేశారు. శ్యామా ప్రసాద్ ఆశయాలను, ఆకాంక్షలను నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నితిన్ నబిన్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని తెలిపారు. భారత్ కు అణ్వస్త్రాలను సమకూర్చడం, 370 ఆర్టికల్ ను రద్దు చేసి కాశ్మీర్ ను భారత్ లో అంతర్భాగం చేయడంతోపాటు మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి పథకాల అమలుతో స్వయం సమృద్ధి దేశంగా భారత్ ను తీర్చిదిద్దుతుండటమే ఇందుకు నిదర్శమని పేర్కొన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. ప్రభుత్వ ఫలాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ప్రభుత్వం కూడా నరేంద్రమోదీదే. శ్యామా ప్రసాద్ ఆశయాలు, ఆకాంక్షలను అమలు చేయడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన స్వయంగా చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గన్నేరువరం మండలానికి 26వ విడతలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు రూ.18,66,500 మంజూరు కాగా, లబ్ధిదారులకు ఇప్పుడు చెక్కుల రూపంలో అందజేస్తున్నామ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి వైద్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం



చేశారు.ఈ కార్యక్రమంలో గన్నేరువరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ ఇప్ప నరేందర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్, మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, జె.మన్మోహన్ రావు,మాతంగి అనిల్,చింతల శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరి, న్యాత జీవన్, మాదరి శ్రీనివాస్, మార్కం మల్లేశ్, మల్ రెడ్డి, తిరుపతి, సంగు వేణు, డి.మల్లేశం, సంతోష్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడ మీద నుంచి కిందకు తోసేసిన భార్య

**నిజాబాబాద్ :** తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. వివాహమై ఫ్యామిలీ ఉన్నప్పటికీ పరాయి వ్యక్తిపై వ్యామోహంతో ఓ ఇల్లాలు చేసిన పని అందర్నీ షాక్‌కి గురి చేసింది. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసి, చనిపోలేదని తెలుసుకొని నరాల్లోకి హార్పిక్ ఇంజెక్ట్ చేసి కిరాతకంగా హతమార్చింది. దీన్ని గ్రహించిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ స్టైల్‌లో పోలీసులు విచారించడంతో అసలు విషయంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిజమాబాద్ శివారులో నివాసం ఉంటున్న సంధ్య, ప్రశాంత్ చాలా కాలం క్రితం వివాహమైంది. అయితే ఈ మధ్య కాలంలో వారి మధ్య తగాదాలు మొదలయ్యాయి. దీనికి సంధ్య ప్రవర్తన కారణంగా తెలుస్తోంది. ఆమె వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్టు బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న భర్త ఆమెను నిలదీయడం మొదలు పెట్టారు. ఈ విషయంలో దంపతులు ఇద్దరూ తరచూ గొడవలు పడుతుండే వారు. ఇలా నిత్యం ఇదే విషయంలో రగడ జరుగుతోందన్న అసహనంతో సంధ్య తీవ్రమైన నిర్ణయం తీసుకుంది. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను వదిలించుకుంటే ఎలా ఉంటుందని స్కెచ్ వేసింది. దీనికి ప్రియుడు కూడా ఓకే చెప్పాడు. అయితే ఎవరికీ అనుమానం రాకుండా




ఉండేందుకు ప్లాన్ చేశారు. దీనికి తన భర్తకు ఉన్న మద్యం అలవాటును వాడుకుంది. ఒక రోజు తన భర్తకు ఫుల్‌గా మద్యం తాగించింది. మద్యం మత్తులో ఉన్న భర్తను ప్రియుడితో కలిసి బిల్డింగ్‌పైకి తీసుకెళ్లింది. అక్కడి నుంచి తోసేసి హత్య చేయాలని అనుకుంది. ఇద్దరూ కలిసి ప్రశాంత్‌ను బిల్డింగ్ పై నుంచి తోసేశారు. అయితే అక్కడి నుంచి పడినప్పటికి గాయాలతో ఉన్న ప్రశాంత్ ప్రాణాలు ఉన్నాయి. ఇలా అయితే లాభం లేదని గ్రహించి, కొనఊపిరితో ఉన్న భర్త ప్రాణాలు తీసేందుకు మరో కిరాతకానికి ఒడిగట్టింది. బిల్డింగ్ పైనుంచి పడిపోయి గాయాలతో బాధపడుతున్న భర్తకు బాత్‌రూమ్‌లో ఉన్న హార్పిక్ ఎక్కించింది. ప్రియుడితో కలిసి సిరింజ్ సహాయంతో నరాల్లోకి హార్పిక్ ఇంజెక్ట్ చేసింది. హార్పిక్ శరీరంలోని అన్ని భాగాలకు విస్తరించింది. దీంతో ఒళ్లంతా విషపూరితమై అవయవాలు పని చేయడం మనేశాయి. దీంతో అతి దారుణంగా ప్రశాంత్ కన్నుమూశాడు. మద్యం మత్తులో బిల్డింగ్‌పై నుంచి పడి చనిపోయాడని అందర్నీ నమ్మించే ప్రయత్నం చేసింది. అయితే దీనిపై ప్రశాంతం కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చింది. చాలా కాలంగా కుటుంబంలో జరుగుతున్న పరిణామాలు తెలిసిన వారంతా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బాడీని పోస్టుమార్టానికి పంపిస్తే అసలు గుట్టు వెలుగు చూసింది. దీంతో సంధ్య, ఆమె ప్రియుడిని అదుపులోకి తీసుకొని విచారించారు. నేరాన్ని అంగీకరించడంతో వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచారు. పరాయి వ్యక్తి మోజులో పడి భర్త ప్రాణాలు తీస్తున్న ఘటనలు రోజు రోజుకు ఎక్కువవుతున్నాయి. దీనిపై సమాజంలో ఒక విధమైన అలజడి రేగుతోంది. కుటుంబ బంధాలపై అవగాహన లేకపోవడం, క్షణికావేశాలతోనే ఇలాంటి కేసులు పెరుగుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. బంధాల కంటే సౌఖ్యాలకు, ఆర్థిక అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడమే కారణమని అంటున్నారు.

## పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్

## బెయిల్ పిటిషన్పై ముగిసిన వాదనలు

**తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు**

**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కొడుకు, పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ బెయిల్ పిటిషన్పై హైకోర్టు లో వాదనలు ముగిసాయి. కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. నిందితుడు బండి భగీరథ్ తండ్రి కేంద్రమంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతుంది. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు ఇన్వెస్టిగేషన్ పారదర్శకంగా జరుగుతుంది.. బెయిల్పై బయటకు వస్తే సాక్షులు స్టేట్మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉంది దర్యాప్తు దశలో ఉన్నప్పుడు బెయిల్ ఇవ్వొద్దని బాధితురాలి తరుపు లాయర్ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు ముగిసాయి. నిందితుడు బండి భగీరథ్కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ వేసారు.

## ఓటు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్.

**జయశంకర్ భూపాలపల్లి. :** స్పెషల్ ఇంటెన్సివ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం బిఎల్ఓ సదయ్య, సూపర్ వైజర్ జితేందర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, ?కలెక్టర్ రాహుల్ శర్మకు ఎన్యూమరేషన్ ఫారాలు అందచేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పోలింగ్ కేంద్రం 79 లో ఓటు హక్కు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ఓటర్ల నుండి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంగం ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నూతన ఓటర్ల నమోదు, మరణించిన ఓటరు పేర్లు తొలగింపు, చిరునామా మార్పులు వంటి వివరాలను పకడ్బందీగా సేకరిస్తున్నారని ప్రజలు సహకరించాలని సూచించారు.?ఈ ఎన్యూమరేషన్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు

## ట్రాన్స్ జెండర్స్ స్వయం ఉపాధితో రాణించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** ట్రాన్స్‌జెండర్ల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ?ఈఆర్ఎస్ పథకం కింద మహిళా శిశు, వయోవృ ద్ధులు, ట్రాన్సజెండర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈఆర్ఎస్ పథకం కింద ఎంపికైన ఒక ట్రాన్స్‌జెండర్ కు 75 వేల రూపాయల ఆర్థిక సహాయపు చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ?ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధితో రాణించాలని సూచించారు. సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం, ట్రాన్స్‌జెండర్‌ల సామాజిక, ఆర్థిక సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్‌లు సమాజంలో ఎవరికీ తీసిపోకుండా గౌరవప్రదమైన జీవనం గడపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. వారు స్వయం ఉపాధి రంగాలలో స్థిరపడి, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు.?ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని, వ్యాపార లేదా ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని లబ్ధిదారునికి సూచించారు. ట్రాన్స్‌జెండర్లు ఆర్థిక స్వావలంబన సాధించి సమాజంలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాలోని అర్హులైన ట్రాన్స్‌జెండర్లందరూ ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకుని, సకాలంలో దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని కలెక్టర్ కోరారు. ?ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి తదితరులు పాల్గొని, లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## కౌతాళం లో గురుకులం ఏర్పాటు చేయాలి

## రైతు కూలీ సంఘం వినతి

**కౌతాళం :** కౌతాళం మండలంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని రైతు కూలీ సంఘం నాయకులు బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణను కోరారు. ఈ మేరకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండలం విద్యా, సామాజిక అభివృద్ధి పరంగా వెనుకబడిన ప్రాంతంగా ఉందన్నారు. మండలంలో ఇప్పటివరకు బీసీ హాస్టల్, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల వంటి ప్రభుత్వ విద్యాసంస్థలు లేకపోవడంతో పేద, రైతు, కూలీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల మంత్రాలయం నియోజకవర్గానికి గురుకుల పాఠశాల మంజూరైన నేపథ్యంలో, దానిని కౌతాళం మండలంలో ఏర్పాటు చేసేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చొరవ చూపాలని రామకృష్ణను కోరినట్లు తెలిపారు. గురుకుల పాఠశాల ఏర్పాటైతే గ్రామీణ ప్రాంతాల రైతు, కూలీ కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య, వసతి, భోజన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, ఉన్నత విద్యకు బలమైన పునాది ఏర్పడుతుందని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు కే. జగదీష్ మరియు నాగేంద్రప్ప, రమేష్,హనుమంతప్ప, ఉలిగయ్య తెలిపారు.

## తెలంగాణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ

**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా 3,38,26,448 మంది ఓటర్లు వుండగా ఇప్పటివరకు 3,06,21,142 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ అయ్యాయి. తెలంగాణలో 90.52 శాతం ఈఎఫ్ ల పంపిణీ పూర్తి అయింది. ఇప్పటివరకు 26,38,708 ఫారాల డిజిటైజేషన్ పూర్తి చేసారు. రాష్ట్రంలో ఈఎఫ్ ల డిజిటైజేషన్ 7.80 శాతం. నిర్మల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో 100 శాతం ఫారాల పంపిణీ అయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 34.88 శాతం డిజిటైజేషన్, కుమురం భీమ్ ఆసిఫాబాద్లో 27.91 శాతం డిజిటైజేషన్, నల్గొండలో 23.44 శాతం ఫారాల డిజిటైజేషన్ పూర్తి అయ్యాయి. ఖమ్మంలో 20.90 శాతం డిజిటైజేషన్ నమోదు అయింది. మేడ్చల్ మల్కాజిగిరిలో డిజిటైజేషన్ కేవలం 1.08 శాతం, రంగారెడ్డిలో 2.48 శాతం.. వికారాబాద్లో 2.67 శాతం నమోదయ్యాయి. హైదరాబాద్లో 47,36,669 మంది ఓటర్లు వుండగా 71.14 శాతం ఈఎఫ్ లు పంపిణీ అయ్యాయి. రంగారెడ్డి జిల్లాలో 36,99,743 మంది ఓటర్లు.. 87.35 శాతం ఫారాల పంపిణీ చేసారు.

## హైకోర్టు ఆదేశాల బేఖాతరు?..

**సీజ్ చేసిన భవనంలో యథేచ్ఛగా కార్యకలాపాలు**

**కరీంనగర్ :** కరీంనగర్ నగరంలో హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ సీజ్ చేసిన భవనంలో కార్యకలాపాలు కొనసాగుతున్నాయంటూ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2019 మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించి నిర్మించిన కళ్లెపెల్లి బలరాజ్‌కు చెందిన బహుళ అంతస్తుల భవనంపై హైకోర్టు (డబ్ల్యూ.పి. నెం. 35394/2025, తేదీ: 20-11-2025) ఆదేశాల మేరకు అధికారులు సీజ్ చేసినప్పటికీ, రెండు మూడు రోజుల్లోనే సీల్ తొలగించి భవనంలో నివాసం ఉంటున్నారని ఆయన ఆరోపించారు. హైకోర్టు ఆదేశాల అమలులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అధికార పార్టీ అండదండలు, ఓ మంత్రి ప్రమేయంతో సీజ్ తొలగించి అక్రమంగా నివాసముంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను సోమిడి వేణు ప్రసాద్ కోరారు.

# ఒవైసీ విద్యా సంస్థలపై రాజకీయ రంగు



**హైదరాబాద్ :** తెలంగాణలో ఓవైసీల నేతృత్వంలోని ఫాతిమా విద్యాసంస్థల భూముల వ్యవహారం మరోసారి రాజకీయంగా, న్యాయపరంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం, కోర్టుల అక్షింతలు, అధికార–విపక్షాల మధ్య సవాల్–ప్రతిసవాళ్లతో ఈ అంశం రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడంలో జరుగుతున్న జాప్యంపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేయగా, ఈ వ్యవహారం కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం పార్టీల మధ్య పదునైన విమర్శల యుద్ధానికి దారితీసింది. ఫాతిమా విద్యాసంస్థల ఉల్లంఘనలపై విచారణ సందర్భంగా ప్రభుత్వ విభాగాలు కోర్టుకు సమర్పించిన నివేదికలు, చెప్పిన సమాధానాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాము ఈ సంస్థలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని హైకోర్టుకు స్పష్టం చేసింది. తాము ప్రస్తుతం సర్వే వ్యవహారాల్లో బిజీగా ఉన్నామంటూ కాలయాపన సమాధానం ఇచ్చింది. నివేదిక ఇచ్చేందుకు కొంత గడువు కావాలని కోరింది. చెరువులు, నాలాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా.. ఇతర శాఖల నుంచి స్పష్టమైన నివేదికలు వస్తేనే తాము తదుపరి చర్యలు తీసుకోగలమని వివరించింది. ఒకరిపై ఒకరు నెపం నెట్టేస్తూ, బాధ్యతల నుంచి తప్పుకునేలా ఉన్న ప్రభుత్వ శాఖల తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులు ఇన్నిసార్లు చీవాట్లు పెడుతున్నా, క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని న్యాయస్థానం నిలదీసింది. హైకోర్టు వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకుని విపక్షాలు ప్రభుత్వంపై విమర్శల దాడిని పెంచాయి. ముఖ్యంగా బీజేపీ ఈ వ్యవహారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అక్రమ కట్టడాలపై బుల్డోజర్లు నడుపుతామని చెప్తున్న హైడ్రా, ఫాతిమా విద్యాసంస్థల జోలికి ఎందుకు వెళ్లడం లేదని బీజేపీ ప్రశ్నిస్తోంది. కేంద్రమంత్రి బండి సంజయ్ ఈ వివాదంపై అత్యంత ఘాటుగా స్పందించారు. తాము అధికారంలోకి వస్తే ఓవైసీ విద్యాసంస్థలను కూల్చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపాయి. దీనికి ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ అంతే దీటుగా కౌంటర్ ఇచ్చారు. "ఒక విద్యాసంస్థను కూల్చితే.. వంద విద్యాసంస్థలను కడతాం" అంటూ సవాల్ విసిరారు. తమ విద్యాసంస్థలను, మైనారిటీల హక్కులను ఎలా కాపాడుకోవాలో తమకు బాగా తెలుసంటూ ఆయన స్పష్టం చేశారుఅక్బరుద్దీన్ ఓవైసీ కామెంట్స్ పై మరో కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓవైసీ సోదరులు బహిరంగంగా ప్రభుత్వాన్ని, చట్టాన్ని బెదిరిస్తున్నా రేవంత్ రెడ్డి సర్కార్ ఎందుకు వెనకడుగు వేస్తోందని ఆయన ప్రశ్నించారు. ఓవైసీ అంటే రేవంత్ రెడ్డికి అంత భయమా అని నిలదీశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం అక్రమాలను చూసీచూడనట్లు వదిలేస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఫాతిమా విద్యాసంస్థల వ్యవహారం కేవలం ఒక భూ వివాదంగానే కాకుండా, తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా మారింది. ఒకవైపు హైడ్రా యాక్షన్‌తో దూసుకుపోతున్నట్లు కనిపిస్తున్నా, ఎంఐఎం నేతలకు సంబంధించిన వ్యవహారాల్లో మాత్రం వెనకడుగు వేస్తోందనే ఇంప్రెషన్ ప్రజల్లో బలంగా కనిపిస్తోంది. ప్రభుత్వ విభాగాలు కోర్టులో పొంతన లేని సమాధానాలు చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా సామర్థ్యంపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ గ్యాప్‌ను వాడుకుని తెలంగాణలో తామే ప్రధాన ప్రత్యామ్నాయం అని నిరూపించుకునేందుకు బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. కోర్టు తదుపరి ఆదేశాలు ఎలా ఉండబోతున్నాయి? హైడ్రా నిజంగానే చర్యలకు ఉపక్రమిస్తుందా? లేదా ప్రభుత్వ శాఖల మధ్య ఫైళ్ల కదలికల పేరుతో కాలయాపన జరుగుతుందా? అన్నది ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది.

# గులాబీకి మల్లారెడ్డి గుడ్ బై...



**హైదరాబాద్ :** తనదైన డైలాగులు, విలక్షణమైన రాజకీయ శైలితో నిత్యం సోషల్ మీడియాలో, ప్రజల్లో హల్‌చల్ చేసే మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారాయి. తాజాగా ఓ కార్యకర్త జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆయన, "ఃఖీకు దూరమయ్యానని నన్ను మర్చిపోతున్నారు" అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్ పార్టీకి ఆయన గుడ్ బై చెప్పి, త్వరలోనే భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకోబోతున్నారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్న తరుణంలో ఈ కామెంట్స్ రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ అగ్రనేతల వద్ద అత్యంత కీలక వ్యక్తిగా, పార్టీకి ప్రధాన బలంగా నిలిచిన మల్లారెడ్డి, అధికారం కోల్పోయిన తర్వాత కూడా చాలాకాలంపాటు ఆయన పార్టీలో చురుగ్గా ఉండేవారు. కానీ కొంతకాలంగా అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఆయన పార్టీ ప్రధాన కార్యాలయమైన తెలంగాణ భవన్ వైపు రావడం పూర్తిగా తగ్గించేశారు. కేటీఆర్, హరీశ్ రావు వంటి పార్టీ ముఖ్య నేతలు నిర్వహించే ప్రెస్ మీట్లు, కీలక సమావేశాల్లోనూ మల్లారెడ్డి మునుపటిలా యాక్టివ్‌గా కనిపించడం లేదు. కాంగ్రెస్, బీజేపీ, చివరికి టీడీపీలో చేరేందుకు కూడా ఆయన ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం చాలా రోజులుగా నడుస్తోంది. తాజాగా "నేను బీఆర్ఎస్‌కు దూరమయ్యానని నన్ను దూరం పెడుతున్నారు" అంటూ నేరుగా కార్యకర్తల సమక్షంలో వ్యాఖ్యానించడం.. ఆయన పార్టీ మారడం ఖాయమనే సంకేతాలను ఇస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మల్లారెడ్డి కుటుంబం బీజేపీ వైపు చూస్తోందనడానికి మరో ప్రధాన కారణం.. ఆయన కోడలు డాక్టర్ ప్రీతిరెడ్డి ఇటీవల చేసిన కొన్ని ఆసక్తికర కామెంట్స్ కూడా ఉన్నాయి. ఆమె ఓ ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోడీపై ప్రశంసలు కురిపించడం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా, ఆమె బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి అక్కడ ఆ పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ సహా కీలక నేతలతో భేటీ కావడం చర్చకు దారితీసింది. అయితే, ఇది కేవలం డిజిటల్ ఇండియా ఈవెంట్ గురించిన భేటీ అని, రాజకీయ ప్రాధాన్యత లేదని ఆమె వివరణ ఇచ్చినప్పటికీ ఊహాగానాలు మాత్రం ఆగలేదుప్రస్తుతం మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఇద్దరూ బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. అయితే, భవిష్యత్తులో రాబోయే మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో ఉంచుకుని మల్లారెడ్డి ఫ్యామిలీ ఒక పెద్ద స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. తమ కుటుంబానికి రాబోయే రోజుల్లో ఒక పార్లమెంటు నియోజకవర్గంతో పాటు అందులోని నాలుగు అసెంబ్లీ టికెట్లు కేటాయించాలనే షరతుపై అటు బీఆర్ఎస్, ఇటు బీజేపీ అధిష్టానాల నుంచి గట్టి హామీ పొందే ప్రయత్నాల్లో మల్లారెడ్డి ఫ్యామిలీ ఉన్నట్లు పొలిటికల్ కారిడార్‌లో గట్టిగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే మల్లారెడ్డి అత్యంత వ్యూహాత్మకంగా "నన్ను మర్చిపోతున్నారు" అంటూ సానుభూతి కార్డ్ ప్లే చేశారా? లేక నిజంగానే బీఆర్ఎస్ శ్రేణులు తనను దూరం పెట్టడం వల్లే ఆవేదనతో అన్నారా? అనేది తేలాల్సి ఉంది. ఏది ఏమైనా, మల్లారెడ్డి తాజా వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేపబోతున్నాయనేది మాత్రం స్పష్టమవుతోంది.

# 70 ఏళ్ల జీ హెచ్ ఎంసీ చట్టానికి ఫుల్ స్టాప్




**హైదరాబాద్ :** తెలంగాణలోని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మహానగర పాలనలో మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో 70ఏళ్ల జీహెచ్ఎంసీ చట్టానికి స్వస్తి చెప్పబోతోంది. మూడు కార్పొరేషన్లు (జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ) కలిపి కొత్త చట్టాన్ని తీసుకువస్తోంది. ఈ మేరకు క్యూర్ ముసాయిదా బిల్లు (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) –2026ను ఆదివారం విడుదల చేసింది. ఈ బిల్లులో 43 చాప్టర్లు, తొమ్మిది షెడ్యూళ్లు ఉన్నాయి. జూలై 24 వ తేదీ వరకు ప్రజాభిప్రాయాలు, సూచనలు స్వీకరించనున్నట్లు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి (ఎంఏయూడీ) శాఖ ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) 2026 ముసాయిదా బిల్లు అమల్లోకి వస్తే హైదరాబాద్ పరిధిలోని ఆస్తి యాజమానులపై పన్నుభారం పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమలులో ఉన్న వార్షిక అద్దె విలువ విధానానికి బదులుగా, ఆస్తి మూలధన విలువ ఆధారంగా ప్రాపర్టీ ట్యాక్స్ ను నిర్ణయించే విధానాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. అంతేకాక.. రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వం నిర్ణయించే మార్కెట్ విలువను ఆధారంగా తీసుకొని స్థలాలు, భవనాలపై ఆస్తిపన్ను విధించనున్నారు. దీంతో ముఖ్యంగా పాత జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనేక ఆస్తులపై పన్ను గణనీయంగా పెరిగే అవకాశాలు ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఉన్న భవనాలకు పన్ను పెంపును దశలవారీగా అమలు చేసే అవకాశం ఉంది. కొత్తగా నిర్మించే భవనాలకు కొత్త విధానం వెంటనే అమల్లోకి వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్న వివరాల ప్రకారం తెలుస్తోందక్యూర్ ముసాయిదా బిల్లు అమల్లోకి వస్తే.. క్యూర్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడతారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా.. అందులో ఎవరైనా నివాసం ఉండే పరిస్థితి ఉన్నా.. కమిషనర్లు 24 గంటల ముందు నోటీసులు ఇచ్చి సీజ్ చేయొచ్చు. ఒకవేళ ప్రజల భద్రతకు ఇబ్బందిగా ఉంటే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే సీజ్ చేసే అవకాశం ఉంటుంది. క్యూర్ చట్టంలో పారిశుద్ధ్య నిర్వహణ, ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చారు. ఖాళీ స్థలాల్లో చెత్త ఉంటే ప్లాట్ మూలధన విలువలో 0.25శాతం మేర జరిమానా విధిస్తారు. చెత్త తొలగించే వరకు జరిమానాల విధింపు ఉంటుంది. ఈ విధానం ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. క్యూర్ చట్టం ముసాయిదాలో ఆహార భద్రతకు సంబంధించి కీలక ప్రతిపాదనలు ఉన్నాయి. కొత్త చట్టంలో అధ్యాయం–33లో ఆహార భద్రత, పోషకాహారం అంశాలను చేర్చారు. దీని ప్రకారం పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి చైర్మన్‌గా, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ కన్వీనర్‌గా 'ఆహార భద్రత, పోషకాహార కమిటీ' ఏర్పాటు చేస్తారు. క్యూర్ పరిధిలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల అమలును ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. పర్యావరణం పరిరక్షణకూ ఈ క్యూర్ బిల్లులో ప్రాధాన్యత ఇచ్చారు. విపత్తుల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేయనున్నారు. ఏదైనా విపత్తు తలెత్తితే ప్రభుత్వ శాఖలను అప్రమత్తం చేయడానికి క్యూర్ స్మార్ట్ గవర్నెన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తారు. అంతేకాక హైడ్రాకు చట్టబద్ధ గుర్తింపు కల్పిస్తూ చెరువులు, కాలువలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యతలను పూర్తిస్థాయిలో అప్పగించనున్నారు. క్యూర్ బిల్లులో సెక్షన్ –168 ప్రకారం.. అనుమతిలేని ఆస్తులు, అక్రమ నిర్మాణాల క్రయ విక్రయాలు, బదిలీలు నిషేధం, అనధికార నిర్మాణాల యాజమానులకు సంబంధిత అధికారి నోటీస్ జారీ చేసి నిషేధిత జాబితాలో చేర్చుతారు. ఈ నూతన బిల్లు ద్వారా నైట్ ఎకానమీకి ప్రోత్సాహం అందించే కీలక ప్రతిపాదన చేశారు. పలు ప్రాంతాలను నైట్ ఎకానమీ జోన్లుగా ప్రకటించి రాత్రంతా వ్యాపారాలకు అనుమతి ఇవ్వనున్నారు. క్యూర్‌లోని ప్రజలకు అన్ని అత్యవసర సేవలకు ఒకే ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి తెస్తారు. క్యూర్ బిల్లును ప్రజా సంప్రదింపుల కోసం అందుబాటులో ఉంచినట్లు ప్రభుత్వం తెలిపింది. పౌరులు తమ అభిప్రాయాలు, సూచనలను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని పేర్కొంది. మూడు కార్పొరేషన్ల వెబ్ సైట్లలో ముసాయిదా బిల్లును అందుబాటులో ఉంచినట్లు తెలిపింది. రాతపూర్వ కంగా కూడా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ, సచివాలయం, హైదరాబాద్‌కు తమ సూచనలను పంపొచ్చని ప్రభుత్వం తెలిపింది. అయితే, ఈ సూచనలు, అభ్యంతరాలను కేవలం జులై 24వ తేదీ వరకు మాత్రమే స్వీకరించటం జరుగుతుందని ప్రభుత్వం ష్టం చేసింది.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి రాక

**వనపర్తి** బుధవారం రోజున రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి రానున్నట్లు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. ఉదయం 9:15 నిమిషాలకు వనపర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు 2. ఉదయం 9:30 గంటలకు 10 కోట్లతో చేపట్టనున్న పాలిటెక్నిక్ రాజ గారి బంగ్లా పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన. అనంతరం రేవల్లి మండల కాంప్లెక్స్ సముదాయ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు3. ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూరిగుడిసెలు ఉన్న నిరుపేదలకు 2 వ విడత ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను అందజేస్తారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడెంట్ కాపీలను అందజేస్తారు. అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొంటారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణాధ్యక్షులు, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం, ఃఒం లు, సింగిల్ విండో అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, జిల్లా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా సమైక్య సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు హాజరవ్వాలని విజ్ఞప్తి.

## రెండు కీలక శాసనసభ కమిటీల్లో సభ్యుడిగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి :** తెలంగాణ శాసనసభ 2026?27 సంవత్సరానికి ప్రకటించిన కమిటీల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఒకేసారి రెండు కీలక శాసనసభ కమిటీలకు సభ్యులుగా నియమితులవడం గర్వకారణం. తెలంగాణ శాసనసభ విడుదల చేసిన అధికారిక బులెటిన్ ప్రకారం, తూడి మేఘారెడ్డి మైనారిటీల సంక్షేమ కమిటీ (అనీఎఎతిబిబివవ నీని చివశ్రీటజీతీవ నీట ఓతినినీతీతిబితివబ) సభ్యునిగా, అలాగే రూల్స్ కమిటీ (ఖీబీశ్రీవబ అనీఎఎతిబిబివవ) సభ్యునిగా నియమితులయ్యారు. మైనారిటీల సంక్షేమ కమిటీ అధ్యక్షుడిగా లక్ష్మీ కాంతారావు, సభ్యులు గా మేఘారెడ్డి రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించి ప్రభుత్వానికి సూచనలు చేసే బాధ్యతలను నిర్వర్తించనున్నారు. అదేవిధంగా, రూల్స్ కమిటీ అధ్యక్షులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభ్యుడిగా శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నిర్వహణ నియమాలు, విధివిధానాల రూపకల్పన, సవరణలు, సభ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే అంశాలపై తన సూచనలు అందించనున్నారు. ఒకేసారి రెండు కీలక కమిటీల్లో సభ్యత్వం లభించడం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పై రాష్ట్ర నాయకత్వం ఉంచిన విశ్వాసానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, శాసనసభ స్పీకర్ కి, పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా శాసనసభ కమిటీల్లో చురుకుగా పనిచేసి, రాష్ట్ర అభివృద్ధితో పాటు వనపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావిస్తూ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు.

## విద్యుత్ జూనియర్ లైన్ మెన్ ఈరన్న ప్రాణాలను కాపాడాలి

### విద్యుత్ డిఈ కి వినతి పత్రం సమర్పణ

**ఎమ్మిగనూరు :** మ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి గ్రామానికి చెందిన గొల్ల ఈరన్న విద్యుత్ శాఖ లో జూనియర్ లైన్ మెన్ గా గత 7 యేళ్ళు గా పని చేస్తు విధుల్లో భాగంగా జులై 6 వ తేదీన పరమాన్ దొడ్డి గ్రామం లో ఒ రైతు వ్యవసాయ పొలంలో కరెంట్ స్తంభం ఎక్కి పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని విద్యుత్ శాఖ అధికారులు మానవతా దృక్పథంతో ఈరన్న ను బ్రతికించడానికి కృషి చేయాలని పరమాన్ దొడ్డి గ్రామస్థులు తో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు కోరారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో డిఈ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బనవాసి బసిరెడ్డి, పరమాన్ దొడ్డి గ్రామస్థులు గొల్ల రంగన్న మాటలాడుతు ఈరన్న తీవ్రంగా రక్త గాయలు తో ఎమ్మిగనూరు, కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. ఇక్కడ వైద్యం చేయడానికి అవకాశం లేదని చెప్పడంతో వైద్యులు సలహా మేరకు హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెల్లాం. అక్కడ వైద్యం చేయడానికి 30నుండి 40 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. ఇంత డబ్బు ఖర్చు చేసే స్థితిలో ఈరన్న కుటుంబము లేదు. పేదరికం తో బాధపడుతున్న ఈరన్న వైద్యం కు అవసరమయే ఖర్చు ను విద్యుత్ శాఖ, లేదా ప్రభుత్వం భావించే విధంగా చూడాలని కోరారు. లేకపోతే ఈరన్న ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డిఈ ను కలిసిన వారిలో పరమాన్ దొడ్డి గ్రామస్థులు, కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఆర్మీ పోలీస్ గొల్ల నరసప్ప , విద్యార్థి సంఘం నాయకులు నల్లా రెడ్డి, పరమేశ్,గోవింద,నాగప్ప ,మల్లేష్, వెంకటేష్, దేవేందరప్ప ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## రీబర్త్ సినిమాకు కళాకారుల ఎంపిక పూర్తి

**గోదావరిఖని :** కరీంనగర్ పెద్దపల్లి మంచిర్యాల, ఆసిఫాబాద్, జిల్లాల నుంచి భారీ సంఖ్యలో కళాకారులు పాల్గొన్న ఆడిషన్స్ సోమవారం నాడు (06-07-2026) స్నేహ సాహితి గ్రంథాలయం, మార్కండేయ కాలనీ, గోదావరిఖని లో ఆసవి క్రియేషన్స్ – అమేజింగ్ స్టార్ ఆధ్వర్యంలో త్వరలో నిర్మించబోవు చిత్రం ×"రీబర్త్– మరో జన్మ ఉందో లేదో "× కోసం ఆడిషన్స్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు జిల్లాల నుంచి అనేకమంది కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. నిర్మాత అశోక్ వేములమరియు దర్శకుడు ××కొత్తూరు ప్రసాద్ చారి వ్యక్తిగతంగా ఆడిషన్స్ నిర్వహించి, సినిమాకు అవసరమైన కీలక పాత్రలకు కళాకారులను ఎంపిక చేశారు. నిర్మాత అశోక్ వేముల మాట్లాడుతూ, "ఈ ప్రాంతంలో అద్భుతమైన కళాకారులు ఎంతోమంది ఉన్నారు. సినిమాకు అనువైన అనేక లొకేషన్లు కూడా ఇక్కడ సులభంగా అందుబాటులో ఉన్నాయి. మా రీబర్త్ మరుజన్మ ఉందో లేదో చిత్రం సందేశాత్మక ఇతివృత్తంతో తెరకెక్కుతోంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, దర్శకులు, నిర్మాతలు, సాహిత్యవేత్తలు, నటీనటులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారందరికీ నిర్మాత ఆసవి క్రియేషన్స్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## 13నుంచి ఆల్బండజోల్ మాత్రలు పంపిణి.

**జయశంకర్ భూపాలపల్లి** ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ?జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డివార్మింగ్ డే ముందస్తు ఏర్పాట్లపై విద్యా, వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 ఏళ్ల వయస్సు గల 70,700 మంది పిల్లలను ఈ కార్యక్రమం కోసం గుర్తించడం జరిగిందని తెలిపారు. విద్యా, వైద్య, మున్సిపల్, పంచాయతీ రాజ్ మరియు అంగన్‌వాడీ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, 1-19 సంవత్సరాలున్న ఏ ఒక్కరు మిగిలిపోకుండా వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల్లో నట్టల నివారణ ద్వారా రక్తహీనత తగ్గి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని, ఈ కార్యక్రమంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మాత్రలు తీసుకోవడం వల్ల ఎదుగుదల బావుంటుందని, అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడి కేంద్రాల్లో అవగహన కల్పించాలని సూచించారు.

## బిజినెస్

# ఎగువ మధ్యాదాయ రేసులో 5 రాష్ట్రాలు!



భారతదేశం స్థూలంగా తక్కువ మధ్య ఆదాయ (లోయర్ మిడిల్ ఇన్‌కమ్) ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతున్నప్పటికీ దేశీయంగా కొన్ని రాష్ట్రాలు మాత్రం ఆదాయంలో దూసుకుపోతున్నాయి. ప్రపంచ బ్యాంకు నిర్దేశించిన దేశాల ఆర్థిక వర్గీకరణ గుర్తింపు, రాష్ట్రాల తలసరి ఆదాయ డేటాను విశ్లేషిస్తూ కొన్ని సంస్థలు అందించిన నివేదిక ప్రకారం.. భారతదేశంలోని ఐదు రాష్ట్రాలు ఇప్పటికే ప్రపంచ బ్యాంకు ఎగువ మధ్య ఆదాయ (అప్పర్ మిడిల్ ఇన్‌కమ్) పరిమితిని దాటేశాయి. మరోవైపు కొన్ని రాష్ట్రాలు ఈ మైలురాయికి అత్యంత సమీపంలో ఉండగా మరికొన్ని రాష్ట్రాలు ఇప్పటికీ పేదరికంలో వెనుకబడి ఉండటం దేశీయ ఆర్థిక అసమానతలను స్పష్టం చేస్తోంది.ప్రపంచ బ్యాంకు నిబంధనల ప్రకారం, ఏ దేశం లేదా ప్రాంతం తలసరి ఆదాయమైనా 4,636 డాలర్ల నుంచి 14,375 డాలర్ల మధ్య ఉంటే దానిని 'ఎగువ-మధ్య-ఆదాయ' ఆర్థిక వ్యవస్థగా గుర్తిస్తారు. ఈ బెంచ్‌మార్క్‌ను అధిగమించి టాప్-5లో నిలిచిన భారతీయ రాష్ట్రాల వివరాలు..

| స్థానం | రాష్ట్రం / కేంద్రపాలిత ప్రాంతం | తలసరి ఆదాయం (డాలర్లలో) |
|---|---|---|
| 1 | ఢిల్లీ | 6,217 |
| 2 | కర్ణాటక | 5,579 |
| 3 | తెలంగాణ | 5,407 |
| 4 | తమిళనాడు | 5,329 |
| 5 | గుజరాత్ | 4,734 |

**అడుగు దూరంలో మరిన్ని రాష్ట్రాలు**

మరికొద్దిపాటి వృద్ధిని నమోదు చేస్తే 'ఎగువ-మధ్య-ఆదాయ' హోదాను అందుకోవడానికి మరో మూడు రాష్ట్రాలు సిద్ధంగా ఉన్నాయి. అందులో.. మహారాష్ట్ర: తలసరి ఆదాయం 4,628 డాలర్లు (బెంచ్‌మార్క్ కంటే కేవలం 8 డాలర్లు తక్కువ). హరియాణా: తలసరి ఆదాయం 4,627 డాలర్లు (బెంచ్‌మార్క్ కంటే కేవలం 9 డాలర్లు తక్కువ). కేరళ: తలసరి ఆదాయం 4,610 డాలర్లు (బెంచ్‌మార్క్ కంటే కేవలం 26 డాలర్లు తక్కువ).

ఒకవైపు కొన్ని రాష్ట్రాలు అంతర్జాతీయ ప్రమాణాల వైపు దూసుకుపోతుంటే, మరోవైపు దేశంలో ప్రాంతీయ అసమానతలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాల పరిస్థితి దయనీయంగా ఉంది. అందులో అట్టడుగున బిహార్ ఉంది. కేవలం 984 డాలర్లు తలసరి ఆదాయంతో బిహార్ భారతదేశంలోనే పేద రాష్ట్రంగా మిగిలిపోయింది. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్ (1,403 డాలర్లు), ఝార్ఖండ్ (1,470 డాలర్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# కిలో రూ. 2 లక్షలు పలికే పుట్టగొడుగు

## ఇంట్లోనే సాగు చేస్తూ కోట్లు సంపాదిస్తున్న రైతులు!



అంతర్జాతీయ మార్కెట్లో కిలో రూ. 2 లక్షల నుండి రూ. 3 లక్షల వరకు పలికే అత్యంత ఖరీదైన కీడా జడి లేదా హిమాలయన్ గోల్డ్ పుట్టగొడుగుల ఇండోర్ సాగు భారత్‌లో సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. గతంలో కేవలం హిమాలయాల మంచు ప్రాంతాల్లో మాత్రమే సహజంగా దొరికే ఈ ఔషధ పుట్టగొడుగును, ఇప్పుడు ఆధునిక సాంకేతికతతో ఒక చిన్న మూసివున్న గదిలోనే ఆర్టిఫిషియల్ ఎన్విరాన్మెంట్ సృష్టించి విజయవంతంగా పండిస్తున్నారు. ల్యాబ్ వాతావరణంలో ఉష్ణోగ్రత, తేమను కంట్రోల్ చేస్తూ ప్లాస్టిక్ లేదా గాజు జార్లలో పోషకాల ఆధారంగా దీనిని పెంచుతారు. సహజంగా ఇది చైనా, టిబెట్, భారతదేశంలోని హిమాలయ పర్వత ప్రాంతాలలో 3,500 నుండి 5,000 మీటర్ల ఎత్తులో, మంచు కరిగే సమయంలో లభిస్తుంది. ఒక రకమైన గొంగళి పురుగు తల భాగం నుండి ఈ ఫంగస్ లేదా పుట్టగొడుగు మొలుస్తుంది. అందుకే దీనికి కీడా జడి అనే పేరు వచ్చింది. దీనికి అంతటి భారీ ధర ఉండటానికి కారణం దీనిలోని అద్భుతమైన ఔషధ గుణాలే. చైనా, జపాన్, అమెరికా వంటి దేశాల్లో క్యాన్సర్, కిడ్నీ వ్యాధులు, శ్వాసకోశ సమస్యలకు సంబంధించిన జీవనరక్షక మందుల తయారీలో దీనిని వాడతారు. అలాగే, అథ్లెట్లు, హెల్త్ ఫ్రీక్స్ తమ శారీరక శక్తిని, రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఎనర్జీ బూస్టర్ సప్లిమెంట్స్ రూపంలో దీనిని విరివిగా ఉపయోగిస్తారు.

**ల్యాబ్‌లో లేదా గదిలో దీనిని ఎలా సాగు చేయవచ్చు?:**

ఒకప్పుడు కేవలం కొండల్లో మాత్రమే దొరికే ఈ పుట్టగొడుగును, ఇప్పుడు ఆధునిక కార్డిసెప్స్ మిలిటారిస్ సాంకేతికత ద్వారా ఇంట్లోనే ఆర్టిఫిషియల్ ల్యాబ్ ఏర్పాటు చేసి పండిస్తున్నారు. దీని సాగుకు ఒక చిన్న గదిని ల్యాబ్‌లా మార్చాలి. ఇందులో ఏసీ, హ్యూమిడిఫైయర్ల సహాయంతో పర్వత ప్రాంతాల్లో ఉండే శీతల వాతావరణాన్ని నిరంతరం మెయింటైన్ చేయాలి. గాజు లేదా ప్లాస్టిక్ జార్లలో బియ్యం లేదా ప్రత్యేక పోషకాలతో కూడిన ద్రవాన్ని బేస్‌గా తయారు చేసి, అందులో ఈ పుట్టగొడుగుల బీజాలను వేస్తారు. ల్యాబ్‌ను పూర్తిగా క్లీన్‌గా, శానిటైజ్డ్ వాతావరణంలో ఉంచితే దాదాపు 2 నుండి 3 నెలల వ్యవధిలోనే ఈ అత్యంత విలువైన పుట్టగొడుగుల పంట చేతికి వస్తుంది.

**పెట్టుబడి, లాభాలు:**

మొదట్లో ఈ ల్యాబ్ సెటప్, అవసరమైన యంత్రాలు, శిక్షణ కోసం దాదాపు రూ. 7 నుండి 8 లక్షల వరకు పెట్టుబడి అవసరమవుతుంది. అయితే మొదటి పంట విజయవంతంగా చేతికి వచ్చిన తర్వాత, అంతర్జాతీయ మార్కెట్ డిమాండ్ ఆధారంగా ఏడాదికి లక్షల నుండి కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం చాలా సులువవుతుంది. సాంప్రదాయ వ్యవసాయంతో పోలిస్తే, తక్కువ స్థలంలో అత్యధిక లాభాలను తెచ్చిపెట్టే ప్రీమియం అగ్రి-బిజినెస్‌లలో కీడా జడి సాగు అగ్రస్థానంలో నిలుస్తోంది.

# ట్రిలియనీర్ హోదా కోల్పోయిన ఎలాన్ మస్క్

## 1.4 ట్రిలియన్ డాలర్స్ నుంచి 992-997 బిలియన్ డాలర్లకు సంపద..!

ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తన ట్రిలియనీర్ హోదాను కోల్పోయాడు. ప్రపంచంలోనే ట్రిలియనీర్ హోదాను దక్కించుకొన్న మొదటి వ్యక్తిగా గుర్తింపు పొందిన మస్క్ సంపద.. ఇటీవలి కాలంలో భారీగా తరిగిపోయింది. స్పేస్‌ఎక్స్ షేర్ల ధరలు పడిపోవడంతో ఆయన సంపద తగ్గింది. దాంతో ట్రిలియనీర్ హోదాను కోల్పోయారు. జూలై ప్రారంభంలో స్పేస్ ఎక్స్ షేర్ల ధరలు 30 శాతం పడిపోయాయి. దాంతో అప్పటివరకు 1.4 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న మస్క్ సంపద 992-997 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఈ షేర్లు స్టాక్ మార్కెట్‌లోకి వచ్చినప్పుడు క్రేజ్ ఉండగా ఇప్పుడు తగ్గుతోంది. కృత్రిమ మేధస్సు రంగంలో లక్ష్యాలను సాధించేందుకు ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్ బాండ్లను విక్రయించనున్నట్లు మస్క్ ప్రకటించడంతో మార్కెట్లో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. ఫలితంగా స్పేస్‌ఎక్స్ షేర్ ధర వరుస సెషన్లలో భారీగా క్షీణించింది. గరిష్ఠస్థాయిలో ఉన్న షేర్ మళ్లీ 150 డాలర్ల పరిధికి పడిపోయి లిస్టింగ్ ధర దగ్గరికి చేరుకుంది. ఇదే సమయంలో జూన్ 23న టెస్లా షేర్ కూడా ఒకే రోజులో 6 శాతం వరకు క్షీణించింది. టెస్లాలో కూడా మస్క్‌కు భారీ వాటా ఉండటంతో ఆయన సంపదపై ప్రత్యక్ష ప్రభావం పడింది.



# టీమిండియాపై ఇంగ్లండ్ భారీ విజయం

నేడు ఇంగ్లండ్‌కు భారత్‌కు మధ్య జరిగిన మూడో టి20లో టీమిండియాపై 125 పరుగుల తేడాతో ఇంగ్లండ్ భారీ విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (44 బంతుల్లో 70; 7 ఫోర్లు, 3 సిక్సర్లు) భారీ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. మరో ఓపెనర్ జోస్ బట్లర్ (21 బంతుల్లో 36) పర్వాలేదనిపించాడు. ఈ ఇద్దరు తొలి వికెట్‌కు 43 పరుగులో జోడించారు. ఆ తర్వాత భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో ఇంగ్లండ్ స్కోరు మందగించింది. ఒక దశలో 160 నుంచి 170 పరుగులకు పరిమితమవుతుందనుకున్న ఇంగ్లండ్.. చివర్లో సామ్ కరన్ (24 బంతుల్లో 41 నాటౌట్), విల్ జాక్స్ (7 బంతుల్లో 14) మెరుపులతో 200 పరుగుల మార్క్‌ను దాటింది. భారత బౌలర్లలో హర్షిత్ రానా, ప్రిన్స్ యాదవ్ చెరో 2 వికెట్లు తీయగా, అక్షర్ పటేల్ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం 202 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన టీమిండియా వరుస వికెట్లు కోల్పోయింది. ఇంగ్లండ్ బౌలర్ల దాటికి భారత బ్యాట్స్‌మెన్స్ వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. జోష్ టంగ్ నాలుగు వికెట్లు, జోఫ్రా ఆర్చర్ మూడు వికెట్లు తీయగా, ఆదిల్ రషీద్ రెండు, విల్ జాక్స్ ఒక వికెట్టు తీశారు. కేవలం 11.4 ఓవర్లలో 76 పరుగులకే టీమిండియా ఆలౌటైంది. భారత బ్యాట్స్‌మెన్స్‌లో వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్ ఇద్దరూ చెరో 13 పరుగులతో టాప్ స్కోరర్లుగా నిలిచారు.



ఇంగ్లండ్ ఇచ్చిన 202 పరుగుల లక్ష్య ఛేదనలో టీమిండియా 11.4 ఓవర్లలో 76 రన్స్‌కే కుప్పకూలింది. జోష్ టంగ్ (4/28), జోఫ్రా ఆర్చర్ (3/29) పేస్ ధాటికి టాప్, మిడిలార్డర్ కుదేలైంది. ఓపెనర్లు అభిషేక్ (10), సూర్యవంశీ (13)తో పాటు ఇషాన్ (13), కెప్టెన్ అయ్యర్ (5), అక్షర్ (10), తిలక్ (3), శివం దూబే (2) పెవిలియన్‌కు క్యూకట్టడంతో జట్టుకు ఘోర పరాభవంతప్పలేదు.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లిష్ టీమ్ 20 ఓవర్లకు 201/7 స్కోరు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (44 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 70), ఆల్‌రౌండర్ సామ్ కరన్ (41 నాటౌట్), జోస్ బట్లర్ (36) మెరుపులు మెరిపించారు. భారత బౌలర్లలో ప్రిన్స్, హర్షిత్ చెరో రెండు వికెట్లు తీశారు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ 2-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య నాలుగో టీ20 గురువారం జరుగుతుంది.

### ఆతిథ్య అమెరికాకు ఓటమి..

### క్వార్టర్స్‌లోకి ప్రవేశించిన బెల్జియం

**సియాటెల్:** ఫిఫా వరల్డ్‌కప్‌లో ఆతిథ్య జట్ల పోరు ముగిసింది. టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న అమెరికా .. రౌండ్16 మ్యాచ్‌లో ఓటమి పాలైంది. బెల్జియం 4-1 గోల్స్ తేడాతో అమెరికాను ఓడించి క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. బెల్జియం ప్లేయర్ చార్లెస్ డీ కెటిలేరి రెండో గోల్స్ చేశాడు. ఈ మ్యాచ్‌లో అమెరికా డిఫెన్స్ బలహీనత బయటపడింది. బెల్జియం దూకుడును ఏమాత్రం అమెరికా డిఫెండర్లు అడ్డుకోలేకపోయారు. అమెరికా ఫార్వర్డ్ ప్లేయర్ ఫొలారిన్ బలోగన్ ఈ మ్యాచ్‌లో ఆడాడు. ట్రంప్ జోక్యంతో అతనిపై ఓ మ్యాచ్ సస్పెన్షన్‌ను ఫిఫా రద్దు చేసిన విషయం తెలిసిందే. వివాదాస్పద రీతిలో బలోగన్‌ను ఆడించారు. అయినా కానీ అమెరికాకు ఆ అంశం కలిసిరాలేదు. బెల్జియం తరపున డీ కెలిటేరి 9, 33 నిమిషాల్లో, వానకేన్ 57వ నిమిషంలో, లుకాకు 93వ నిమిషంలో గోల్ చేశాడు. ఇక అమెరికా తరపున



టిల్‌మాన్ 31వ నిమిషంలో గోల్ చేశాడు. బెల్జియంతో మ్యాచ్‌లో మరీ పేలవంగా అమెరికా ఆడినట్లు ఫుట్‌బాల్ నిపుణులు చెబుతున్నారు. ఇక ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చిన మెక్సికో, కెనడా, అమెరికా దేశాలు ఈ టోర్నీ నుంచి ఔటయ్యాయి.

## స్పోర్ట్స్

### సంజూ శాంసన్‌కు మరో షాక్?



టీమిండియా ఓపెనర్ సంజూ శాంసన్‌కు మరో షాక్ తగలనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జింబాబ్వే టూర్‌కు దూరమైన అతను.. ఏషియన్ గేమ్స్ జట్టులోనూ స్థానంలో కోల్పోనున్నట్లు క్రీడా వర్గాలు అంటున్నాయి. గత నెలలో భారత సెలెక్టర్లు 15 మంది సభ్యుల ఏషియన్ గేమ్స్ జట్టును ప్రకటించారు. ఈ జట్టులో సంజూ శాంసన్ కూడా ఉన్నాడు. ప్రస్తుతం ఈ జట్టు నుంచి కూడా సంజూను తప్పించాలని బీసీసీఐ యోచిస్తున్నట్లు సమాచారం. యువ ఆటగాళ్లకు అవకాశాల పేరుతో సంజూ టీ20 కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టాలని కొందరు బీసీసీఐ పెద్దలు యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ విషయంలో బీసీసీఐపై భారీ ఒత్తిడి ఉందని, అతడికి అవకాశాలు ఇవ్వడం కోసమే సంజూను శాశ్వతంగా తప్పించే ప్లాన్ జరుగుతుందని అతని అభిమానులు అనుకుంటున్నారు. కాగా, ఐర్లాండ్ సిరీస్, ఆతర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన తొలి రెండు టీ20ల్లో దారుణంగా విఫలమైన సంజూ శాంసన్‌ను జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేయని విషయం తెలిసిందే. విశ్రాంతి పేరుతో సెలెక్టర్లు అతన్ని తప్పించారన్న ప్రచారం జరుగుతుంది. ఈ సిరీస్‌కు సంజూ స్థానంలో యువ వికెట్‌కీపర్ బ్యాటర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌కు అవకాశం కల్పించారు. ప్రస్తుత ఇంగ్లండ్ పర్యటన తర్వాత భారత జట్టు మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. ఏషియన్ గేమ్స్ విషయానికొస్తే.. ఈ ఖండాంతరం క్రీడలు సెప్టెంబర్ 19- అక్టోబర్ 4 మధ్యలో జరుగనున్నాయి. జింబాబ్వే పర్యటనకు భారత జట్టు: శ్రేయస్ అయ్యర్ (సి), వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ (విసి), ఇషాన్ కిషన్ (డబ్ల్యుకె), శివమ్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, రింకూ సింగ్, హర్ష్ దూబే, వరుణ్ చక్రవర్తి, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్ శర్మ, మయాంక్ యాదవ్, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (విసి) ఏషియన్ గేమ్స్‌కు భారత జట్టు: శ్రేయస్ అయ్యర్ (సి), తిలక్ వర్మ, రవి బిష్ణోయ్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డి, జస్ప్రీత్ బుమ్రా, సంజు శాంసన్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, శివం దూబే, వరుణ్ చక్రవర్తి, వైభవ్ సూర్యవంశీ



# సందీప్ రెడ్డి వంగా బ్యానర్‌లో ‘రోమాంచకం’.. ఆసక్తికరంగా ఫస్ట్ గ్లింప్స్

‘అర్జున్ రెడ్డి’, ‘యానిమల్’ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో ఇండియన్ సినిమాను షేక్ చేసిన స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో ఒక సరికొత్త యూత్‌ఫుల్ లవ్ స్టోరీ రాబోతుంది. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి వంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ‘రోమాంచకం’ అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ‘మేమ్ ఫేమస్’ చిత్రంతో యూత్‌లో మంచి క్రేజ్ తెచ్చుకున్న యంగ్ హీరో సుమంత్ ప్రభాస్, ‘8 వసంతాలు’ ఫేమ్ అనంతిక సనిల్ కుమార్ ఈ సినిమాలో లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక గ్లింప్స్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ గ్లింప్స్ ప్రస్తుతం ఆకట్టుకుంటోంది. ప్రారంభంలో సముద్ర తీరం బ్యాక్‌డ్రాప్‌లో హీరో హీరోయిన్ల మధ్య సాగే బైక్ రైడ్స్, రొమాంటిక్ సీన్స్ ఎంతో ఆహ్లాదకరంగా సాగగా.. అంతా ప్రశాంతంగా సాగుతుందనుకున్న తరుణంలో గ్లింప్స్ ముగింపులో దర్శకుడు ఒక ఊహించని మైండ్ బ్లోయింగ్ ట్విస్ట్ ఇచ్చారు. హీరో హీరోయిన్లు ఇద్దరూ ఒకరినొకరు గట్టిగా చెంపదెబ్బలు కొట్టుకుంటూ ‘ఐ హేట్ యూ’ అని అరుచుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అంతవరకు కూల్‌గా సాగిన వాతావరణం, ఒక్కసారిగా ఇంటెన్స్ ఎమోషనల్‌గా మారిపోవడంతో ఈ ప్రేమకథలో సందీప్ రెడ్డి వంగా మార్క్ గట్టిగానే ఉండబోతోందని స్పష్టమవుతోంది. ఇక వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని సెప్టెంబర్ 3, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.

# జైలర్ 2 బిజినెస్‌కు భారీ క్రేజ్.. రిలీజ్‌కు ముందే మలయాళంలో రికార్డు డిమాండ్



సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన ‘జైలర్’ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టించిన సంచలనం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లోనూ భారీ విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా మలయాళ మార్కెట్‌లో ఈ చిత్రం అనూహ్యమైన వసూళ్లు సాధించి రజినీకాంత్ కెరీర్‌లోనే అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు ఈ బ్లాక్‌బస్టర్‌కు సీక్వెల్‌గా రూపొందుతున్న జైలర్ 2 పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన రిలీజ్ డేట్ గ్లింప్స్ సినిమాపై ఉన్న హైప్‌ను మరింత పెంచింది. సోషల్ మీడియాలో ఆ వీడియోకు విశేష స్పందన లభించడంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. తాజా సమాచారం ప్రకారం, జైలర్ 2 విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, సినిమా థియేట్రికల్ హక్కుల కోసం ఇప్పటికే మలయాళ మార్కెట్‌లో పోటీ మొదలైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేరళలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఈ సినిమా హక్కులను దక్కించుకోవడానికి ఆసక్తి చూపుతున్నాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మొదటి భాగం కేరళలో అద్భుతమైన వసూళ్లు సాధించడంతో పాటు, మలయాళ స్టార్ మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రలో కనిపించడం అక్కడి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. దీంతో రెండో భాగంపై కూడా ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ‘జైలర్’ తొలి భాగంలో మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. అదే తరహాలో ‘జైలర్ 2’లో కూడా ఆయన పాత్రకు ప్రాధాన్యత ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అయినప్పటికీ, రజినీకాంత్‌తో పాటు మోహన్‌లాల్ క్రేజ్ కూడా మలయాళ మార్కెట్‌లో సినిమాకు అదనపు బలం చేకూరుస్తుందనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ‘జైలర్ 2’ థియేట్రికల్ బిజినెస్ ఊహించిన దానికంటే పెద్ద స్థాయిలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా దక్షిణాది మార్కెట్‌లో ఈ సినిమాకు భారీ డిమాండ్ ఉండటంతో పంపిణీ హక్కుల కోసం తీవ్ర పోటీ నెలకొనే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఈ బిజినెస్‌కు సంబంధించిన వివరాలపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

# ఇది ముందే ఊహించా.. ఓటీటీ నుంచి ‘సత్లుజ్’ బ్యాన్‌పై నటుడు దిల్జీత్ దోసాంజ్ కామెంట్స్



ప్రముఖ నటుడు, సింగర్ దిల్జీత్ దోసాంజ్ ప్రధాన పాత్రలో నటించిన ‘సత్లుజ్’ చిత్రం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఎలాంటి సెన్సార్ కోతలు లేకుండా జూలై 3న ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5లో గుట్టుచప్పుడు కాకుండా విడుదలైన ఈ చిత్రం, కేవలం రెండు రోజులకే ప్లాట్‌ఫామ్ నుండి అకస్మాత్తుగా తొలగించబడింది. ఈ వివాదాస్పద పరిణామంపై దిల్జీత్ దోసాంజ్ ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లో స్పందిస్తూ, ఈ నిషేధం ఎప్పుడో ఒకప్పుడు జరగాల్సిందేనని, తాను దీన్ని ముందే ఊహించానని పేర్కొన్నారు. అయితే సోమవారం ప్రభుత్వ కార్యాలయాలు తెరిచిన తర్వాత ఈ నిర్ణయం ఉంటుందని భావించానని, కానీ ఆదివారం సాయంత్రమే తీసేస్తారని అనుకోలేదని ఆయన అన్నారు. తాము ఈ సినిమాను కనీసం ప్రమోట్ కూడా చేయకుండా అలాగే విడుదల చేశామని, ఒకవేళ ప్రమోట్ చేసి ఉంటే ఇది రెండు రోజులు కూడా ఓటీటీలో ఉండేది కాదని దిల్జీత్ వ్యాఖ్యానించారు. అయినప్పటికీ తాము ఏం చెప్పాలనుకున్నామో, ఏ విధంగా చెప్పాలనుకున్నామో అది ప్రేక్షకులకు చేరినందుకు తనకు సంతోషంగా ఉందని, ఇది ప్రేక్షకుల సినిమా కాబట్టి ఎలా వీలైతే అలా డౌన్‌లోడ్ చేసుకుని అయినా చూడవచ్చని ఆయన చెప్పుకొచ్చారు. హనీ ట్రెహాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, పంజాబ్‌కు చెందిన ప్రముఖ మానవ హక్కుల కార్యకర్త జస్వంత్ సింగ్ ఖల్రా జీవితం ఆధారంగా రూపొందింది. ఆయన 1995లో అపహరణకు గురై, ఆ తర్వాత కనిపించకుండా పోయారు. మొదట ‘పంజాబ్ 95’ అనే టైటిల్‌తో రూపొందిన ఈ సినిమా గత మూడేళ్లుగా సెన్సార్ క్లియరెన్స్ కోసం నిలిచిపోయింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి ఏకంగా 127 కట్స్ ప్రతిపాదించడంతో, ఆ కోతలతో సినిమాను విడుదల చేయడానికి నిరాకరించిన దర్శకుడు, హీరో నేరుగా ఓటీటీ బాట పట్టారు. భారత్‌లో ఓటీటీ కంటెంట్‌పై థియేట్రికల్ సెన్సార్ పరిమితులు నేరుగా వర్తించకపోవడంతో, మేకర్స్ దీనిని ‘సత్లుజ్’ అనే కొత్త పేరుతో అన్‌కట్‌గా జీ5లో రిలీజ్ చేశారు. అయితే సెక్యూరిటీ కారణాలు, ఐటీ రూల్స్ ఉల్లంఘనలను ఉటంకిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు జీ5 ఈ చిత్రాన్ని భారత్‌లో నిలిపివేసింది. ప్రస్తుతం ఈ చిత్రం భారతదేశం వెలుపల ఉన్న జెడ్5 గ్లోబల్‌లో మాత్రమే అందుబాటులో ఉంది.



# నాగార్జున సినిమాలో విలన్‌గా అందాల భామ

టాలీవుడ్‌లో మన్మథుడు అనగానే అందరికీ గుర్తొచ్చే పేరు కింగ్ నాగార్జున. మొన్నటి వరకు కుర్ర హీరోలు సైతం అసూయ పడేలా ఆన్‌స్క్రీన్‌పై రొమాన్స్ పండించాడు. అయితే ఈ మధ్య ఆయన తన పంథాను మార్చాడు. యాక్షన్ సినిమాలపై ఫోకస్ పెట్టాడు. తన 100వ సినిమా సినిమా పూర్తిగా యాక్షన్, ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా ఉండేలా ప్లాన్ చేసుకున్నాడు.తమిళ దర్శకుడు రా.కార్తీక్ తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు ‘కింగ్ 100’ అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. ఇప్పటికే 80 శాతం షూటింగ్ కూడా పూర్తయింది. లాటరీ నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుందని భోగట్టా. అందుకే ‘లాటరీ కింగ్’ అనే టైటిల్‌ని అనుకుంటున్నారట. ఈ చిత్రంలో టబు నటిస్తున్నట్లు అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి మరింత అంచనాలు పెరిగాయి. గతంలో వీరిద్దరు కలిసి నటించిన ‘నిన్నే పెళ్లాడుతా’, ‘ఆవిడా మా ఆవిడే’ లాంటి సినిమాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. వీరిద్దరి ఆన్‌స్క్రీన్ రొమాన్స్‌కి ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా ఉంది. 100వ సినిమాలోనూ వీరిద్దరి మధ్య రొమాంటిక్ సీన్స్ ఉంటాయని ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే లేటెస్ట్ సమాచారం ఏంటంటే.. ఈ చిత్రంలో నాగార్జునతో టబు ఫైట్ చేయబోతుంది. ఆమె హీరోయిన్‌గా కాకుండా, నెగటివ్ షేడ్స్ ఉన్న అత్యంత పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించబోతున్నారట. నాగార్జున, టబుల మధ్య వచ్చే యాక్షన్ సీన్స్ సినిమాకే హైలెట్‌గా నిలవనున్నాయని నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై నాగార్జున నిర్మిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967